www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
జగిత్యాల
గురువారం | 3-8-2017


సీఎం ఆవిష్కరించేందుకు పైలాన్ ఏర్పాటు చేయనున్న ప్రదేశం (ఫైల్)

- ఎల్లంపల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు
- ఏడాది పాటు నీటితో కళకళలాడనున్న కాకతీయ కాలువ
- ఆధునికీకరణతో పాటు ఎత్తిపోతల కోసం రూ.1,090 కోట్లు
- ఉమ్మడి జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు
- 10న పోచంపాడ్‌లో శంకుస్థాపన చేయనున్న సీఎం కేసీఆర్

శ్రీరాంసాగర్‌కు మహర్దశ


మల్యాల మండలం సమీపంలోని వరదకాలువ


రాజేశ్వర్‌రావు పేటలో పంపుహౌస్ నిర్మాణం కోసం చేరుకున్న టిప్పర్లు

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఇక ఎప్పుడూ నీటితో కళకళలాడనుంది. ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు నింపేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికోసం కాలువల ఆధునికీకరణతో పాటు ఎత్తిపోతల కింద నీటిని మళ్లించేందుకు రూ.1090 కోట్ల నిధులు కేటాయించారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఈ నెల 10న పోచంపాడ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 4.50 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరందించాలనే లక్ష్యంతో షానగర్, కొండాపూర్, రాజేశ్వర్‌రావుపేలో పంపుహౌజ్‌ల నిర్మాణం చేపట్టనున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

8



సక్సెస్ స్టోరీ

జీవితాన్ని గెలిచాడు..

- పగలు హోటల్, రాత్రి సెక్యూరిటీ గార్డు
- అవసరాల కోసం రాత్రి పూట ఆటో డ్రైవర్
- స్నేహితుడి ప్రోత్సాహంతో చదువు వైపు దృష్టి
- పది ఫెయిలై ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ
- జేసీ గిరిధర్ స్ఫూర్తితో గ్రూప్స్ ప్రిపరేషన్ కోసం హైదరాబాద్
- గ్రూప్-2తో డీటీగా రెవెన్యూ శాఖలో ప్రవేశం
- ఆంధ్రజ్యోతితో జగిత్యాల ఆర్డీవో డాక్టర్ ఘంటా నరేందర్

9



పదో తరగతి ఫెయిలై చదువుకు స్వస్తి చెప్పి వివిధ పనులు చేశాడు. పగలంతా హోటల్‌లో, రాత్రి సెక్యూరిటీ గార్డుగా పని చేశాడు. స్నేహితుడి ప్రోత్సాహంతో మళ్లీ చదువు మొదలు పెట్టాడు. ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని గెలిచాడు. ఒక అధికారి నుంచి స్ఫూర్తిపొంది విజయ శిఖరాలు అందుకున్నాడు. గ్రూప్2 అధికారిగా నియామకమై అంచెలంచెలుగా ఎదుగుతూ జగిత్యాల ఆర్డీవోగా సేవలందిస్తున్న డాక్టర్ ఘంటా నరేందర్ 'సక్సెస్ స్టోరీ' మీకోసం..

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

108 తిప్పలు..

- 18 మండలాలు ఆరు అంబులెన్స్‌లు
- పెరుగుతున్న ప్రమాదాలు
- ఇబ్బందులుపడుతున్న క్షతగాత్రులు
- సిబ్బందికీ సౌకర్యాలు కరువు

◆ జగిత్యాల టౌన్

6





పంచాయతీ కార్మికుల సమస్యలు

పరిష్కరించాలి..

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

◆ జగిత్యాల టౌన్

9

జిల్లాలో పట్టు కోసం బీజేపీ యత్నం..

- నేడు జిల్లా కార్యవర్గ సమావేశం
- హాజరు కానున్న జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

3

దళారులకు చెరువులను లీజుకు ఇస్తే

సొసైటీలను రద్దు చేస్తాం

● జిల్లా మత్స్య అధికారి మల్లేశం



ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: జిల్లాలో ఉన్న చెరువులు, కుంటల్లో చేపలు పెంచుకునే జీవనోపాధి పొందేందుకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ప్రభుత్వంలీజుకు ఇస్తున్నదని వాటిని మధ్య దళారులకు ఇస్తే సొసైటీల లీజులనురద్దు చేస్తామని జిల్లా మత్స్య అధికారి మల్లేశం అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఎన్ని చెరువులు, ఎన్ని సొసైటీలు ఉన్నాయి?

అధికారి: జిల్లాలో 123 పెద్ద చెరువులు శాఖ పరిధిలో, 438 చెరువులు, కుంటలు పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్నాయి. 123 పెద్ద చెరువుల్లో చేపలు పెంచుకునేందుకుగాను సొసైటీలకు ప్రతియేటా లీజుకు ఇస్తాము.జిల్లాలో 124 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. ఈసంఘాల్లో 6,726 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఈయేడాది ఎన్ని చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నారు?

అధికారి: ఈసంవత్సరం జిల్లాలో ఉన్న 123 చెరువులతోపాటు పీఆర్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల్లో ఉచితంగా చేపపిల్లల నుపోయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 68 లక్షల 60వేలచేప పిల్లలకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాము. గత ఏడాది 24 లక్షల 72 వేల చేప పిల్లలను శాఖ పరిధిలోని చెరువులో పోయగా,ఇప్పటివరకు 13 వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది.ఇది మత్స్యకారులకు ఎంతోమేలు చేస్తున్నది.

ఆంధ్రజ్యోతి: చెరువులను మధ్య దళారులకు లీజుకు ఇస్తున్నారు కదా?

అధికారి: చెరువులను మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు మధ్య దళారులకు లీజుకు ఇచ్చినట్లుగా తమ దృష్టికి రాలేదని ఎవరూ కూడా ఫిర్యాదులు చేయలేదు. ఎవరైనా చెరువులను లీజుకు ఇచ్చినట్లయితే ఆ సొసైటీల లీజులను రద్దు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎన్‌సీడీసీ ద్వారా జిల్లాకు ఎన్ని కోట్లు వస్తాయి..?

అధికారి: జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచిమత్స్యకారులకు మరింత ఉత్పాదనలు కల్పించేందుకు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లాకు ఎన్‌సీడీసీ ద్వారా 29 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది.ఈనిధులను రెండేళ్లలో వెచ్చించాల్సి ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: ఎల్లంపల్లి ప్రాజెక్టులో కేజీ కల్చర్ చేపడుతున్నారా?

అధికారి: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో చేపలు పట్టుకొని ఉపాధి పొందేందుకు 500 మందికి లైసెన్సులు జారీ చేశాం. వేమూనూరు, పొట్యాల వద్ద కేజీకల్చర్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఐస్‌ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజీ, మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నారా?

అధికారి: కోల్డ్‌స్టోరేజీ, ఐస్‌ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. పెద్దపల్లి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, రామగుండంలో చేపల మార్కెట్ల కోసం ప్రతిపాదనలు పంపగా రామగుండంలో ఏర్పాటుకు 10 లక్షలు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారా?

అధికారి: సొసైటీల్లో సభ్యులుగా చేరిన వారికి బీమా సౌకర్యం వర్తిస్తుంది. దీనికి సభ్యులు తమతోపాటు వారసుల ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులను అందజేస్తే ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తాం. ప్రమాదవశాత్తు మృతిచెందే వారికి 3 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించేవారు. ఇప్పుడు దానిని 6 లక్షలకు పెంచారు.

నవతరం రాఖీలు..





- బాహుబలి, క్రికెట్, మిక్కీమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో లభ్యం
- అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్
- మార్కెట్లో జోరుగా వ్యాపారం

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచేది రక్షా బంధన్. శ్రావణమాసంలో ప్రత్యేకంగా ప్రేమానుబంధాన్ని చాటే పండుగ రాఖీ. సోదరుడికి తన చెల్లెల్లు, అక్కలు కట్టే కంకణంతో ఎంతో రక్షణ కలుగుతుందని విశ్వసిస్తారు. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టు రాఖీలు మార్కెట్లో ప్రస్తుతం పోటెత్తుతున్నాయి. జనాలు కూడా వాటిని కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. క్రీస్తుపూర్వం 326లో గ్రీకు సామ్రాజ్యాధినేత, మహావీరుడైన అలెగ్జాండర్ నుంచి మొదలుకొని 16వ శతాబ్దానికి చెందిన మొ ఘల్ చక్రవర్తి హుమాయున్ వరకు ఈరక్ష దీక్షకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చినట్లు చరిత్రలో ఉంది. అనేకపురాణ గాథలు కూడా రాఖీ పండుగ ప్రత్యేకతను చాటాయి.కౌరవుల చేత జూదంలో ఓడిన పాండవులు ద్రౌపదిని సైతం కోల్పోతారు. దుర్యోదనుడు ద్రౌపదిని నిండు సభకు రప్పించి వస్త్రాపహరణకు పాల్పడుతాడు. ఆ సమయంలో కృష్ణుడు ఆమెను కాపాడుతాడు. ద్రౌపది ఒకసారి కృష్ణుడికి రాఖీ కట్టినందుకే ఆబంధం అలా ముడిపడిందని చెప్పుకుంటారు.

మొదలైన అమ్మకాలు....

అన్నాతమ్ముళ్ల క్షేమాన్ని కోరుతూ అక్కచెల్లెళ్లు ఘనంగా రాఖీ పండుగను జరుపుకుంటారు. రాఖీల కొనుగోళ్ల సందడి జిల్లాలో నెలకొంది. జిల్లావ్యాప్తంగా రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు కూడా వెలిశాయి. పశ్చిమ బెంగల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకవచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రత్యేక స్టాల్స్‌తో పాటు చిరు వ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడల్లో సైతం అమ్మకాలు సాగిస్తున్నారు. ఈసారి రాఖీలు అనేక డిజైన్లలో దర్శనమిస్తున్నాయి.రుద్రక్ష, స్టోన్ రాఖీలుప్రత్యేకంగా నిలుస్తు న్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పంజ్‌తో తయారు చేసిన రాఖీలుమార్కెట్లోకి వచ్చాయి. అన్నకు రాఖీ, వదినకు రింగు ప్యాకెట్ రాఖీలు కూడావచ్చాయి. గ్రీటింగ్‌తోపాటు, రాఖీల అమ్మకాలు కూడా ఊపందుకున్నాయి. పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు కట్టుకునేవారు. ఈసారి కూడా మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్లో రూ.50ల నుంచిరూ.100 విలువ చేసే పెద్ద రాఖీల అమ్మకాలు జరుగుతున్నాయి. చిన్నపిల్లలను ఆకర్షించే విధంగా 10రూపాయల నుంచి 30రూపాయల వరకు క్రికెట్, మిక్కీమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో కూడా రాఖీలు వచ్చాయి. స్టోన్ రాఖీలు, లైటింగ్ రాఖీలు రూ.25 నుంచి రూ.300 వరకు లభిస్తున్నాయి. 1గ్రాము బంగారంతో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి.ఉమ్మడి జిల్లాలో దాదాపు 5 కోట్ల రూపాయల వరకు రాఖీ వ్యాపారం జరుగుతోందని వ్యాపారులు తెలుపుతున్నారు. ఆగస్టు 7న రాఖీ పండుగ ఉన్నప్పటికీముందస్తుగానే కొనుగోళ్లు చేస్తున్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న సోదరులకు రాఖీ కట్టడానికి వెళ్లే వీలు లేకపోవడంతో కొరియర్, పోస్టులద్వారా పంపించడం కోసం కొనుగోళ్లు సాగిస్తున్నారు.




రాఖీలు కొనుగోళ్లు చేస్తున్న వినియోగదారు్లు









పలు డిజైన్ల రాఖీలు

పదేళ్లుగా వ్యాపారం చేస్తున్నాం...

● కలకుంట్ల కవిత, వేణు

సిరిసిల్లలో రాఖీల అమ్మకాలు పదేళ్లుగా జరుపుతున్నాం.ఇతర రాష్ట్రాల నుంచి ఆధునిక డిజైన్లతోఉన్న రాఖీలను తీసుకవచ్చి అమ్మకాలు జరిపిస్తాం.టెడ్డీబేర్ బొమ్మల రాఖీలు ప్రత్యేకంగా వచ్చాయి. పది రూపాయల నుంచి 500 వరకు రాఖీలు ఉన్నాయి.







ఫ్యాషన్ రాఖీలపై ఆసక్తి

● సాయిలత

ఫ్యాషన్‌గా ఉండే రాఖీలపై ఆసక్తి చూపుతున్నారు. సీజనల్ వ్యాపారమైనా బాగానే ఉంటుంది. సోదరభావం పెంపొందించే రాఖీల అమ్మకాలు ఇష్టపడి కొంటారు. రుద్రాక్షతో తయారు చేసిన రాఖీలతోపాటు స్టోన్ రాఖీలు, పిల్లలకు ఇష్టమైనవి. బహుబలి బొమ్మల రాఖీలు కొనుగోలు చేస్తున్నారు.



కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

పాన్ నంబర్ లేకున్నా రిటైర్‌మెంట్ ప్రయోజనాలు

● టీసీపీఎస్ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి రవీందర్



ఉద్యోగి వాయిస్

సిరిసిల్ల టౌన్ : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం పరిధిలో ఉన్న ఉద్యోగులకు పాన్ నెంబర్ లేకున్నా రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్‌ను పొందకుండా పదవీ విరమణ పొందిన, చనిపోయిన, రాజీనామా చేసిన వారి రిటైర్‌మెంట్ ప్రయోజనాలు ఉంటాయి. రిటైర్‌మెంట్ ప్రయోజనాలను విడుదల చేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు. 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమితులైన ఉద్యోగులందరికీ సీపీఎస్‌ను అమలు చేస్తున్నారు. దీని ప్రకారం ఉద్యోగుల బేసిక్ వేతనం, డీఏ నుంచి 10 శాతం తీసుకొని దానికి రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను కలుపుతాయి.పాన్‌నెంబర్ పొందనివారు రిటైరైనా, మరణించినా రిటైర్‌మెంట్ ఆర్డర్ లేదా మరణ ధ్రువీకరణ పత్రం, సర్వీస్ బుక్ ప్రకారం నామిని వివరాలు, వారసత్వ ధ్రువీకరణ పతం, బ్యాంక్ ఖాతా వివరాలు, టీఎస్ ఫైనాన్షియల్ కోడ్‌ప్రకారం ఇండెమ్నిటి బాండ్ సమర్పించాలి. ఉద్యోగుల వాటాకు మ్యాచింగ్ గ్రాంట్‌ను కలిపి 8.5 శాతం వడ్డీతో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

జిల్లాలో పట్టు కోసం బీజేపీ యత్నం

● నేడు బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం ● 40 రోజుల ఆర్టీ ప్రణాళికపై విస్తృత స్థాయిలో చర్చ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: భారతీయ జనతా పార్టీ జిల్లాలో పట్టు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. నూతనంగా ఆవిర్భవించిన జిల్లాలపై ఆ పార్టీ దృష్టి కేంద్రీకరించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఒక్కో రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు అడుగులు వేస్తుండగా, అందులో భాగంగా తెలంగాణలో కూడా పాగా వేయాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికే జిల్లాలో పలుమార్లు కార్యకర్తల సమావేశాలు నిర్వహించినప్పటికీ అంతగా ప్రాధాన్యం లభించలేదు. అయితే గురువారం జరుగనున్న సమావేశానికి ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ, దుగ్యాల ప్రదీప్ హాజరు కానున్నారు. దీంతో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

పట్టణంలోని విరూపాక్షి గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్ అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ చైర్మన్ మోరపెల్లి సత్యనారాయణ రావు, జిల్లా ఇన్‌ఛార్జి అయ్యన్నగారి భూమన్న హాజరు కానున్నారు. జగిత్యాల జిల్లా శాఖలో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశంలో చర్చ సాగనుంది. తెలంగాణలో అధికారంలోకి రావాలనే ఆలోచనతో బీజేపీ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 40 రోజుల కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదు. దీనిపై బీజేపీ కొన్నాళ్లుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. ఈసారి బీజేపీ దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఆగస్టు 9 నుంచి సెప్టెంబర్ 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ పద్ధతుల్లో ఆందోళనలు చేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా జగిత్యాల జిల్లాలో కార్యాచరణ రూపొందించనున్నారు. ఆగస్టు 11 నుంచి 25 వరకు స్థానిక సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేయనున్నారు. ఈ సమావేశంలో కమిటీలు వేయనున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో రన్ ఫర్ భారత్ పేరిట కార్యక్రమం, సెప్టెంబర్ 10న ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా, సెప్టెంబర్ 17న పోలింగ్‌బూత్‌లవారీగా జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టనున్నారు. జిల్లాలోని బీజేపీ నాయకుల మధ్య సయోధ్య లేదు. రెండు వర్గాలుగా విడిపోయి వివిధ కార్యక్రమాలు చేపట్టడంతో బీజేపీపై ప్రజల్లో విశ్వాసం లేకుండాపోతోంది. ఈ సమావేశంలో ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిర్చి పార్టీ జెండా కింద కార్యక్రమాలు నిర్వహించేలా చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే గ్రూపులుగా విడిపోయిన బీజేపీ శ్రేణులు వివిధ కార్యక్రమాలను వేర్వేరుగా చేస్తున్నారు. ఇప్పటికే రెండు, మూడు మార్లు రాష్ట్ర అధినాయకత్వం బుజ్జగించే ప్రయత్నాలు చేసినా ఇక్కడ సాధ్యపడ లేదు. దీంతో గురువారం జరుగనున్న సమావేశం కీలకంగా మారింది. జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు వస్తున్న నేపథ్యంలో జిల్లా కమలనాథుల వర్గాల మధ్య సయోధ్య కుదిర్చే అవకాశం ఉందని కార్యకర్తలు భావిస్తున్నారు.



మురళీధర్ రావు

పదోన్నతుల్లో అన్యాయంపై వ్యవసాయాధికారుల ఆందోళన

పోస్టు కార్డుల ద్వారా సీఎంకు విన్నపం

జగిత్యాల అగ్రికల్చర్: వ్యవసాయ శాఖలో వ్యవసాయాధికారుల పదోన్నతుల్లో జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ జగిత్యాల జిల్లా వ్యవసాయాధికారుల సంఘం ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, జగిత్యాల ఏడీఏ రాజేశ్వర్ మాట్లాడుతూ జోనల్ వ్యవస్థ రద్దయి కొత్త ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చే వరకు వ్యవసాయ శాఖలో పదోన్నతుల ప్రక్రియను నిలిపివేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు, వ్యవసాయ శాఖ మంత్రి, ఉన్నతాధికారులకు పోస్టు కార్డులను పంపించినట్లు వివరించారు. 6వ జోన్‌కు కేటాయించిన జూనియర్ అధికారులు, 5వ జోన్‌లో ఉన్న సీనియర్ అధికారుల కంటే ముందుగానే పదోన్నతులు పొందుతుండంతో 5వ జోన్ అధికారులు నష్టపోతున్నారన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చిన తర్వాతనే పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టాడా సెంట్రల్ యూనిట్ హైదరాబాద్ సహా అధ్యక్షుడు జె.కాంతారావు, జిల్లా సెక్రటరీ యోగిత, ఉపాధ్యక్షుడు సాహిద్ అలీ, ట్రెజరర్ లావణ్య, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి విద్యార్థులే రక్షకులు

● జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి మనోహర్



హరితహారం ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

జగిత్యాల అర్బన్: హరితహారం కార్యక్రమానికి విద్యార్థులే రక్షకులుగా ఉండి విజయవంతం చేయాలని జిల్లా ఇంటర్మిడియెట్ విద్యాధికారి మనోహర్ అన్నారు. బుధవారం నేతాజీ వొకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో, చుట్టు పక్కల వీధుల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా ఇంటర్మిడియెట్ విద్యాధికారి ప్రారంభించారు. అనంతరం కళాశాలలో నాటిన మొక్కలనే కాకుండా వీధుల్లో, పరిసర ప్రాంతాల్లో నాటిన మొక్కల రక్షణకు కళాశాల నుంచి 50 మంది విద్యార్థినీ, విద్యార్థులను బ్రిగేడియర్లుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి మాట్లాడుతూ చెట్లతోనే మానవాళికి మనుగడ అని ఇంటర్మిడియెట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. హరితహారం విజయవంతానికి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ఆవరణతో పాటు చుట్టు పక్కల వీధుల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టీబీసీ ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీని, జిల్లా విద్యాధికారి మనోహర్‌ను కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్ హరితహార జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జయశ్రీ, నేతాజీ కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, అధ్యాపకులు ఉదయ్ కిరణ్, అంజద్; అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వగ్రామం చేరిన మృతదేహం



ఉస్మాన్ రాజాఖాన్(ఫైల్)

కోరుట్ల: గల్ఫ్‌లోని ఖత్తర్‌లో ఇటీవల మృతి చెందిన మహ్మద్ ఉస్మాన్ రాజాఖాన్(48) మృతదేహం బుధవారం కోరుట్లకు చేరింది. కథలాపూర్ మండలం భూషన్‌రావుపేటకు చెందిన రాజాఖాన్ కుటుంబం గత కొంతకాలంగా కోరుట్లలోని బిలాల్‌పురలో ఉంటోంది. ఇటీవల ఖత్తర్‌కు ఉపాధి కోసం వెళ్లిన రాజాఖాన్ గత నెల 15వ తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా రాజాఖాన్ మృతదేహం కోరుట్లకు ప్రత్యేక శవపేటికలో చేరుకుంది. ఉపాధి నిమిత్తం పది లక్షల రూపాయల అప్పు చేసి విదేశాలకు వెళ్లిన రాజాఖాన్ మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. రాజాఖాన్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు నాయకులు కోరుతున్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

కొడిమ్యాల: మండలంలోని హిమ్మతురావుపేట గ్రామానికి చెందిన నీలం లచ్చయ్యపై దాడిచేసి కొట్టిన అదే గ్రామానికి చెందిన పల్లికొండ వెంకటి అతని బార్య లక్ష్మిలపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. పొలం గట్ల వద్ద గొడవ కాగా లచ్చయ్యను కర్రతో తలపై బాదగా తీవ్ర గాయమైందని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 11,370 వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయని, అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన పనిముట్లను మండలాలవారీగా పంపిణీ చేస్తామని తెలిపారు. 11,370 యూనిట్లకుగాను రూ.888.30 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల, తెగలవారికి 95 శాతం రాయితీపై పనిముట్లను అందిస్తామని, అర్హులైనవారు ఈ నెల 20లోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కొడిమ్యాల: కొడిమ్యాలలోని ఆదర్శ పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం ఈ నెల 5లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వీరబత్తిని సత్యనారాయణగౌడ్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిజిక్స్, ఎకనామిక్స్, జువాలోజీలలో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు బీఈడితో పాటు సంబంధిత సబ్జెక్ట్‌లో పీజీ పూర్తి చేసి ఉండాలన్నారు. 10 తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీలో ఏవేని రెండు ఇంగ్లీష్ మీడియంలో చదివి ఉండాలన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఆర్డీవో

మల్యాల: మండంలోని బల్వంతాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం జగిత్యాల ఆర్డీవో నరేందర్ తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదుల అసంపూర్తి పనులపై ఎంపీపీ శ్రీలత గత కొన్ని రోజుల క్రితం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆర్డీవో పాఠశాలలోని అసౌకర్యాలను తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట ఎంపీపీ శ్రీలత, తహసీల్దార్ శ్రీహరి రెడ్డి తదితరులు ఉన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలో రూ. 13లక్షల వ్యయంతో చేపట్టనున్న గ్రామ పంచాయతీ స్వంత భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యానికి పల్లెలె పట్టుకొమ్మలు అనే నానుడుని నిజం చేస్తూ గ్రామ సచివాలయాలను ఆధునీకరించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను మంజూరు చేస్తోందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యమయ్యాయని, గ్రామ పంచాయతీలను ఆధునీకరించి, బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లని దీనిని గుర్తించిన టీఆర్ఎస్ మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, తెలంగాణకు హరితహారం వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వహన్మాండ్లు, వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణ రెడ్డి, మార్కెట్ చైర్మన్ మాలోతు భాషు నాయక్, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎల్లాల రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు బోనాల రత్నయ్య, గుంటుకుల లక్ష్మీ-నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ పుట్టపాక సత్యం, నాయకులు రేగొండ సత్యనారాయణ, పొన్నం స్వామి, ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

6న ఖేలో భారత్ క్రీడా పోటీలు

జగిత్యాల అర్బన్: భారతీయ జనతా యువ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి శతాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 6న ఖేలో భారత్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు బీజెవైఎం నాయకులు తెలిపారు. స్థానిక ఓల్డ్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనాలని వారు కోరారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన జట్టు రాష్ట్రస్థాయి పోటీల్లో పాలొనాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జోనల్ స్థాయిలో, అక్కడి నుంచి జాతీయ స్థాయిలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తి గల క్రీడాకారులు 9949908944, 9182931706, 9908563325, 9063160143 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

బోల్‌చెరువు, అక్కపెల్లి చెరువులో నీరు నింపాలి

ధర్మపురి: ధర్మపురి మండలంలోని కమలాపూర్, బురుదేశిపల్లె సమీపంలో గల బోల్‌చెరువు, అక్కపెల్లి చెరువులో నీరు నింపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జక్కు రవీందర్, సయ్యద్ యూ సూఫ్, తోట రాజన్న, సంగి నర్సయ్య, ఎండీ సర్వర్ బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ రెండు చెరువుల్లో నీరు నిండితే మండలంలోని పలు గ్రామాలకు చెందిన వేలాది ఎకరాల భూములు సాగులోకి వచ్చి రైతుల ఆశలు చిగురిస్తాయని వారు తెలిపారు.

హరిత తెలంగాణ అందరి బాధ్యత

వెల్గటూర్: హరిత తెలంగాణ సాధన అందరి బాధ్యత అని ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం వైశ్య భవన్ నిర్మాణ ప్రదేశంలో ఎంపీపీ శ్రీనివాస్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు సంవత్సరాలలో 230 కోట్ల మొక్కలు నాటి తెలంగాణను హరిత తెలంగాణగా మార్చాలని సీఎం కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. చెట్లు పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు ప్రాణ వాయువును ప్రసాదిస్తాయన్నారు. మొక్కలు నాటడమే కాకండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాని పేర్కొన్నారు.


మొక్కకు నీరు పోస్తున్న చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్

● ఆర్య వైశ్య సంఘ
కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమి పూజ

వెల్గటూర్ కోటిలింగాల రోడ్ పక్కన నిర్మించనున్న ఆర్య వైశ్య సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బుధవారం చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ భూమి పూజ నిర్వహించారు. ఎంపీపీ శ్రీనివాస్ రావుతో కలిసి శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడీపీ నిధుల నుండి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. భవన నిర్మాణం సాధ్యమైనంత తొందరగా నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజుల సతీష్, ఎంపీటీసీ పత్తిపాక వెంకటేష్, పీఏసీఎస్ చైర్మెన్ రామ్మోహన్ రావు, ఏఎంసీ చైర్మెన్ ముల్కాల గంగారాం, వైస్ చైర్మెన్ నారాయణ, ఆలయ చైర్మెన్ నారాయణ రావు, మాజీ జడ్పీటీసీ దొరిశెట్టి వెంకటయ్య, పీఆర్ ఏఈ రాజ్ కుమార్, ఆర్య వైశ్య సంఘ మండల అధ్యక్షుడు రేగొండ రామన్న, పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్, నాయకులు గోలి రత్నాకర్, బోనగిరి సత్తయ్య, రేణిగుంట ప్రసాద్, నూనె శ్రీనివాస్, సిరంగి సంతోష్ కుమార్, సిరంగి లక్ష్మణ్, రమేష్, కండెం ప్రభాకర్, మోహన్, కాశీ వర ప్రసాద్, రాజు, వంశీ, ప్రవీణ్, సతీష్, గోలి సత్తయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గారం మండలంలో...

బుగ్గారం : పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు విధిగా మొక్క నాటి చెట్టుగా పెరిగేంత వరకు సంరక్షించాలని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుగ్గారం మండల కేంద్రంలోని సిరికొండ గ్రామంలో మూడవ విడత హరితహారంలో భాగంగా క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాదినేని రాజేందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగినిపెల్లి సుచేందర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పొన్నం సత్తయ్య, గ్రామ సర్పంచ్ అశోక్ రావు, మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, రాయమల్లు, అటవీ శాఖ అధికారి అశోక్ కుమార్, ఎంఆర్‌పీఎస్ జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బెట అశోక్, ఎస్సై మధుకర్, ఐకేపీ ఏపీఎం రమాదేవి తదిత రులు పాల్గొన్నారు.

సీఎం ఆలోచనతో ఐదు జిల్లాలకు మేలు
ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మపురి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవం పోసేందుకు సీఎం కేసీఆర్ చక్కని ఆలోచనతో రూపొందించిన ప్రణాళికల ద్వారా ఐదు జిల్లాల రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ తెలిపారు. మండలంలో బుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుత ఐదు జిల్లాల్లో రైతులు ఆశించిన రీతిలో సాగు నీరు నోచుకోలేదని ఆయన ఆరోపించారు.

మత్స్యశాఖ అధికారిపై సొసైటీ సభ్యులు ఫిర్యాదు

ధర్మపురి: జగిత్యాల జిల్లా మత్స్యశాఖ అధికారి అంజయ్యపై ధర్మపురి గంగపుత్ర సంఘం సభ్యులు బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే ఫోన్ ద్వారా సదరు అధికారి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ నల్లకుంటలో చేపలు పెంచడానికి ఎవరికి హక్కు లేదని సదరు అధికారి తమను బెదరిస్తున్నట్లు ధర్మపురి సొసైటీ సభ్యులు చీఫ్ విప్ వద్దకు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వెంటనే ఆయన సదరు అధికారి అంజయ్యకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు.

ధ్రువీకరణ పత్రాల పంపిణీలో జాప్యంపై ఆర్డీవోకు ఫిర్యాదు

కొడిమ్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లో డిగ్రీ పీజీ విద్యార్థులకు రెవెన్యూ అధికారులు జారీ చేసె వివిద రకాల దృవీకరణ పత్రాలు పంపిణీ చేయటంలో జాప్యం జరుగుతుందని బుధవారం జిల్లా బీజేపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అక్కపెల్లి రవిందర్ ఆర్డీవోకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఆయన కొడిమ్యాలలో విలేకరులతో మాట్లాడుతూ గత నెల 30 నుండి డిగ్రీ, పీజీ విద్యార్థులకు కుల, ఆదాయ, నివాస దృవీకరణపత్రాల వెరిఫికేషన్ ఉన్నందున అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. దృవీకరణ పత్రాల జారీలో ఆలస్యం గురించి మండల అధికారులను సంప్రదించగా రెవెన్యూ రికార్డుల సవరణ జరుగుతుందని సమాదానమిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను సొమ్ము చేసుకోవటానికి కొందరు మీసేవా నిర్వహకులు అధికంగా రుసుం వసూలు చేస్తున్నట్లు ఆయన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల దృవీకరణ పత్రాలు సకాలంలో పంపిణీ చేసె విదంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరినట్లు తెలిపారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సంతోష్

వెల్గటూర్: భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వెల్గటూర్‌కు చెందిన గుంత సంతోష్, స్తంభంపెల్లికి చెందిన గొంటి ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు బాజోజి భాస్కర్ వారికి ఉత్తర్వులు జారీ చేశారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.

ఖాతా వివరాలు అధికారులకు అందించాలి

కొడిమ్యాల: ఉపాధికూలీలు అధికారులకు బ్యాంఖ్ ఖాతా ఆదార్‌కార్డుల వివరాతో ఉన్న కార్డులను అందించాలని ఎంపీడీవో రమేష్ కోరారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు నెలాఖరులోగా మండలంలోని వివిద గ్రామాల్లోని ఉపాధికూలీల బ్యాంక్ ఖాతా ఆదార్ కార్డుల వివరాలను సేకరించాలని ఐకేపీ, ఈజీఎస్ సిబ్బందిని ఎంపీడీవో కోరారు. మండలంలోని 17వేల 231 మంది కూలీలు తమ ఆదార్, బ్యాంక్ ఖాతా జిరాక్స్‌లను ఇంటి వద్ద ఉంచుకున్నట్లుయితె ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది తీసుకుని మండల కార్యాలయలంలో అందిస్తారన్నారు. కూలీల ఖాతాలను వారి కున్న బ్యాక్‌లలో అనుసందానం చేయటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం రజిత, సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ పోటీలకు ఎంపిక

వెల్గటూర్: మండలం లోని ఎండపెల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జలపతి రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన నాల్గవ తరగతి విద్యార్థులు శరణ్య, శాలిని, విందూషలు ఈ నెల 3 నుండి 4 వరకు రంగారెడ్డి జిల్లా లోని హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. కాగా వీరిని పాఠశాలలో సర్పంచ్ అందుర్తి గంగాధర్, ఎంపీటీసీ రవి, ఉప సర్పంచ్ రవి, సీనియర్ క్రీడాకారులు మారంపెల్లి క్రిష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైకని కొమురయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

వెల్గటూర్: మండల, పట్టణ ఆర్య వైశ్య సంఘం సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం వెల్గటూర్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల శాఖ అధ్యక్షుడిగా రేగొండ రామన్న, పట్టణ శాఖ అధ్యక్షులుగా పెద్ది శ్రీనివాస్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా నూనె శ్రీనివాస్, కోశాధికారిగా రేణిగుంట ప్రసాద్, ఉపాధ్యక్షులుగా బోనగిరి సత్తయ్య, రాయంచు ప్రభాకర్, యూత్ అధ్యక్షునిగా సిరంగి లక్ష్మణ్ కుమార్ మరియు ఎన్నికైన ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజుల సతీష్, ఎంపీటీసీ పత్తిపాక వెంకటేష్, పీఏసీఎస్ చైర్మెన్ రామ్మోహన్ రావు, ఏఎంసీ చైర్మెన్ ముల్కాల గంగారాం, వైస్ చైర్మెన్ నారాయణ, ఆలయ చైర్మెన్ నారాయణ రావు, మాజీ జడ్పీటీసీ దొరిశెట్టి వెంకటయ్య, ఆర్య వైశ్య సంఘం నాయకులు గోలి రత్నాకర్, సిరంగి సంతోష్ కుమార్, రమేష్, కండెం ప్రభాకర్, గుంత సంతోష్, వంశీ, ప్రవీణ్, సతీష్, సత్తయ్య, లక్ష్మణ్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు

పెగడపెల్లి: మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు పీఆర్‌టీయు టీఎస్ మండల శాఖ ఆద్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు ఎడమల జితెందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటామన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వి. ప్రశాంత్‌రెడ్డి, ఎం. శ్రీనివాస్, కార్యదర్శి కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రహీంలు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు నోటీసులు

మల్యాల : మండలంలోని నూకపెల్లి పరిధిలో గల మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఆక్రమణలు తొలగించాలంటూ ఇళ్ల యాజమానులకు పంచాయతీ కార్యదర్శి సలీం బుధవారం నోటీసులు జారీ చేశారు. అనుమతి లేకుండా రహదారి వరకు ఆక్రమించుకుని హోటళ్లు, ఇతర దుకాణాలు ఏర్పాటు చేసుకున్న 10 మందికి నోటీసులు జారీ చేశారు.

కొనసాగుతున్న దీక్షలు

మల్యాల : ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మల్యాలలో కొనసాగుతున్నాయి. మద్దుట్లకు చెందిన 64 మంది ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

ఆమరణ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల : కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలంటూ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈ నెల 5 నుంచి చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్‌ను బుధవారం మల్యాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ గుడి వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నేళ్ల రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శ్రీలత, ఎంపీటీసీ దూస వెంకన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యం శంకర్, వెల్మ లక్ష్మా రెడ్డి, నాంపెల్లి గౌడ్, మరాఠి లక్ష్మీనారాయణ, మర్రి లక్ష్మణ్, భూమయ్య, రాయలింగం, ఎడిపెల్లి మల్లయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం ఖాయం

● బీజేపీ దళిత మోర్చా
రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ

ధర్మపురి: రాబోవు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ అన్నారు. ధర్మపురి ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దళితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తుందని, ఇందుకు నేరెళ్ల సంఘటన పెద్ద ఉదాహరణగా ఆయన అభివర్ణించారు. బీజేపీ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాబోవు మూడు నెలల పాటు రాష్ట్ర పార్టీ వివిధ కార్యక్రమాల రూప కల్పన చేయడం జరిగినాదని ఆయన తెలిపారు. ఈ నెల 3 న జగిత్యాల విరుపాక్షి గార్డెన్‌లో నిర్వహించే బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పోల్సానీ మురళీధర్‌రావు హాజరవుతారని ఆయన వివరించారు. కావున అధిక సంఖ్యలో బీజేపీ నేతలు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నలుమాసు వైకుంఠం, బీజేపీ ధర్మపురి పట్టణ శాఖ అధ్యక్షులు కస్తూరి మురళి, స్వచ్ఛ భారత్ కన్వీనర్ నందగిరి గిరిధర్, ఎడ్ల రాజేష్ పాల్గొన్నారు.

●బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలి

రాబోయే ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి రావడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకట రమణ పిలుపునిచ్చారు. బుధవారం వెల్గటూర్‌లో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బూత్ స్థాయిలో కమిటీలను పూర్తి చేయాలని అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్‌తో ఈ నెల 9 నుండి సెప్టెంబర్ 17 వరకు వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలుమాసు వైకుంఠం, మండల శాఖ అధ్యక్షుడు తిరుమల్ చారి, నాయకులు గుంత సంతోష్, బండారి గంగాధర్, ధర్మాజి గంగారాం, గంగయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


ధర్మపురిలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వేతనాలు పెంచాలని ప్రిన్సిపాల్‌కు వినతి

కొడిమ్యాల: కొడిమ్యాల ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ మరియు గెస్ట్ ఫ్యాకల్టీ తమకు వేతనాలు పెంచాలని కోరుతు ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్‌కు బుధవారం వినతి పత్రం అందించారు. పెరుగుతున్న నిత్యావసర సరుకులు, ధరల కారణంగా తమ జీవనం గడపటం కష్టంగా మారుతున్నందున వేతనాలను పెంచడానికి ప్రభుత్వానికి నివేదించాలని వారు కోరినట్లు తెలిపారు. వివిద శాఖలలోని ఉద్యోగులకు పెంచినట్లుగా తమకు వేతనాలు పెంచాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఎ. రాజేశ్వరి, ఇందిరాణి, స్వేత, సత్యానందం, అర్చన, జ్యోతి, శారధ, రమణారెడ్డి, శ్రావణి, శ్రీలేఖ, తదితరులు ఉన్నారు.

గొల్లకురుమలు ఆర్థికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- రేగుంటలో సబ్సిడీ గొర్రెల పంపిణీ

మల్లాపూర్: గొల్లకురుమలు ఆర్థికంగా మరింత ఎదగాలని, ఇందుకు ఆదుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్సిడీపై గొర్రెలను అందిస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని రేగుంట గ్రామంలో 46 మంది లబ్ధిదారులకు మంజూరైన సబ్సిడీ గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విద్యా సాగర్‌రావు మాట్లాడారు. గొల్లకురుమలు ఆర్థికంగా మరింత రాణించడానికి ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తోందన్నారు. గొర్రెల యూనిట్లను సద్వినియోగం చేసుకొని గొల్లకురుమలుఅభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. కాగా స్థానిక యాదిరెడ్డి అను రైతు ఇటీవల బలన్మరణం పొందగా బాధిత కుటుం బీకులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అం డగా ఉంటామన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవడానికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యాదవ సంఘ చైర్మన్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.


గొర్రె పిల్లలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

● బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మెట్‌పల్లి: పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పరామర్శించారు. పట్టణంలోని షేర్ చిన్నయ్య కుటుంబ సభ్యులను ఆయన కలిసి ఓదార్చారు. దీంతోపాటు పలు బాధిత కుటుంబాలను ఆయన కలిసి పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి, వైస్ చైర్మన్ మార్గం గంగాధర్, టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు బర్ల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

● అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని ఆత్మకూర్ శివారులో గల పెద్ద తండాలో పలు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రారం భించారు. రూ. అయిదు లక్షల నిధులతో తండాలో నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం తండాలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తండాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

● మహానీయుల ఆశయ సాధనలో ముందుండాలి

ఇబ్రహీంపట్నం: మహానీయుల ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరూ ముందుండాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని రాజేశ్వర్‌రావుపేట గ్రామశివారులో జాతీయ రహదారి పక్కన తెలంగాణ అమర వీరుల స్థూపం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు అమ్ముల లక్ష్మణ్, ఆరేళ్ల రాజాగౌడ్, జంగ గంగస్వామి, పుప్పాల నర్సయ్య, అమ్ముల లక్ష్మణ్, ఎలాల దశరథరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు అల్లూరి రఘుపతిరెడ్డి, గోక తిరుపతి రెడ్డి, నోముల లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కాశిరెడ్డి శేఖర్‌రెడ్డితో పాటు ఎంపీటీసీ సభ్యులు కందరి ప్రతాప్‌రెడ్డి, నాయకులు మర్రి సహదేవ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులనే వాడుదాం

- జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రామాచారీ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: ప్రతీ ఒక్కరు స్వదేశీ వస్తువలనే వాడాలని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ రామచారీ అన్నారు. ఈనెల 2వ తేది నుంచి 20వ తేది వరకు ఆర్ఎస్ఎస్ ఆద్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్వదేశీ సురక్ష ఉద్యమం కరపత్రాలను బుధవారం పట్టణంలో ఆర్ఎస్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చైనా వస్తువుల వినియోగాన్ని మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె భూమయ్య, బెజ్జారపు మురళీ, గుర్రాల విక్రమ్ పటేల్, చిట్యాల బాలయ్య, ఇల్లెందుల కృష్ణమాచారీ, శ్రీరామ్ శివ, రాజనందం, నరేశ్ కుమార్, కళాధర్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించడం హర్షనీయం

మెట్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం చెరుకు రైతులకు రావాల్సిన రవాణా బకాయిలను చెల్లిస్తుండడం హర్షనీయమని ఎస్సారెస్పీ నీటి వినియోగదారులు సంఘం మాజీ నాయకులు గడ్డం లింగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇటీవల ఎన్‌డీఎస్ఎల్ పరిదిలోని చెరుకు రైతులకు రావాల్సిన బకా యిలను ప్రభుత్వం విడుదల చేయడం సంతోషదాయకమన్నారు. కాగా జగిత్యాల నుంచి షిర్డికి, తిరుపతికి రైలు సర్వీసులను కల్పించ డానికి ఎంపీ కల్వకుంట్ల కవిత కృషి చేస్తుండడం సంతోషదాయకమన్నారు.

హరితహారంలో భాగస్వాములు కావాలి


మాట్లాడుతున్న కమిషనర్ నర్సయ్య

మెట్‌పల్లి టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడో విడత హరితహారంలో అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో స్కూళ్లు, కళాశాలలు, ఆసుపత్రులు, హోటల్ యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరితహారంలో అందరూ భాగస్వాములై వారి వారి పాఠశాల, కళాశాల, ఆసుపత్రి, ఇతర పరిసర ప్రాంతాల్లో విధిగా మొక్కలు నాటాలన్నారు. వాటిని ట్రీగార్డులను ఏర్పాటు చేసుకొని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల, ఆసుపత్రి నిర్వాహకులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

మెట్‌పల్లి: పట్టణంలోని సబ్ స్టేషన్‌లో ఈనెల 3వ తేదిన విద్యుత్ వినియోగదా రుల సమస్యల పరిష్కార వేధిక నిర్వహిస్తున్న మెట్‌పల్లి డివిజనల్ ఇంజనీర్ గంగారాం, ఏడీ నీలి శ్రీనివాస్, ఏఈ లు భూమేశ్వర్, అర్జున్‌లు తెలపారు. బుధవా రం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరిష్కార వేధిక నిర్వ హిస్తున్నామని వినియోగదారులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మెట్‌పల్లి: పట్టణంలోని బస్‌డిపో వద్ద గల బాసెట్టి హన్మండ్లును బుధవారం మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్న హన్మాండ్లును కలిసి పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల పట్టణంలో మృతి చెందిన పలు బాధిత కుటుంబసభ్యులను ఆయన కలిసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిశువుకు ముర్రుపాలే అమృతం

- సీడీపీఓ తిరుమల దేవీ

మెట్‌పల్లి టౌన్: ప్రతీ శిశువుకు తల్లి అందించే ముర్రుపాలే అమృతమని ఐసీడీఎస్ సీడీపీఓ తిరుమల దేవీ అన్నారు. బుధవారం సాయంత్రం ఎస్సారెస్పీ కల్యాణ మండపంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శిశువుకు ప్రకృతి అందించే అమూల్య సంపద ముర్రుపాలని, అమృతంతో సమానమైన తల్లిపాలు అందించాలన్నారు. తల్లిపాలతో శిశువుకే కాకుండా తల్లికి కూడా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని, శిశువుకు పాలివ్వడం వల్ల తల్లి ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. తల్లిపాలపై సరైన అవగాహన లేకపోవడంతో 60 శాతం పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారని, 50 శాతం శిశుమరణాలు సంభవిస్తున్నాయని, ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాలు బిడ్డకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ నర్సింగరాణి, సూపర్‌వైజర్లు ప్రేమలత, సూర్యకళ, 5 మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీవో తిరుమల దేవీ

● రెండో వార్డులో తల్లిపాల వారోత్సవాలు

మెట్‌పల్లి: పట్టణంలోని రెండో వార్డులో బుధవారం తలిపాల వారోత్సవాలను నిర్వహించారు. వార్డులోని అంగన్‌వాడీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జరిపారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గజం లక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు గజం రవికాంత్, అంగన్‌వాడీటీచర్, మహిళలు పాల్గొన్నారు.

‘గివ్ మి లైట్’ సేవలు అభినందనీయం

- మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి



మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ మల్లారెడ్డి

మెట్‌పల్లి: గివ్ మి లైట్ ఎడ్యూకేషన్ సొసైటీ సేవలు అభినందనీయమని మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో గివ్ మి లైట్ ఎడ్యూకేషన్ సొసైటీ ఆద్వర్యంలో రూపొందించిన మెట్‌పల్లి వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మల్లారెడ్డి మాట్లాడారు. సొసైటీ సభ్యులు అందిస్తున్న సామాజిక సేవ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దివిటి నరేశ్, శివ, సంతోష్, రవి, బాల కిషన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

● చింతలపేటలో మొక్కలు నాటిన డీఎస్పీ

మండలంలోని చింతలపేట గ్రామంలో మూడో విడత హరిత హారం కార్యక్రమంలో భాగంగా బుధవారం మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి మొక్కలు నాటారు. గ్రామంలోని పలు కాలనీల్లో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సీఐ సురేందర్, ఎస్ఐ అశోక్, పలువురు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కుంతియా నియామకంపై హర్షం

మెట్‌పల్లి: పట్టణంలోని సాయి ప్రజా ఆసుపత్రి ఆవరణలో బుధవారం పలువురు నాయకులు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా కుంతియాను నియమించడాన్ని స్వాగతిస్తూ కేకుకట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నా యకులు డాక్టర్ జెఎన్ వెంకట్ యువసేన సభ్యులు రాజన్న, శం కర్, నగేశ్, నజీర్, లింగా రెడ్డి, సునిల్, అజార్, కల్యాణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగించుకోవాలి

మెట్‌పల్లి: పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు అందిస్తున్న సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి ఎస్‌బీఐ మేనేజర్ వెంకటనాథుడు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేంపేట రోడ్డు వైపున గల ఎస్‌బీఐ బ్రాంచ్‌ను స్థానిక ఖాధీ కాంప్లెక్స్‌లో విలీనం చేయడం జరిగిందన్నారు. ఇక ముందు బ్యాంకు కార్యకలాపాలు ఖాధీ కాంప్లెక్స్ గల బ్రాంచ్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చైర్మన్ గంగాధర్‌కు సన్మానం

మెట్‌పల్లి: పట్టణంలోని అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఇటీవల నూతనంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన కోట బుచ్చి గంగాధర్‌ను సోమవారం ధర్మపురి దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గంగాధర్‌తో పాటు పలువురు పాలకవర్గ సభ్యులను ఆయన ఘనంగా పూలమాలలు, శాలువలతో సత్కరించారు.

ప్రభుత్వ బడిలో ఉపాధ్యాయుల కొరత

- పెంబట్ల ప్రాథమిక పాఠశాలలో పెరిగిన విద్యార్థుల సంఖ్య
- బడిబాటతో పాఠశాలలో చేరిన 118 మంది విద్యార్థులు
- ఇద్దరు ఉపాధ్యాయులతోనే బోధన
- ఉపాధ్యాయులు లేకపోవడంతో 78కి తగ్గిన విద్యార్థుల సంఖ్య



పెంబట్ల ప్రాథమిక పాఠశాల

సారంగాపూర్: సర్కారు బడులను బతికించుకోవాలనే ఉద్దేశంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్ద ఎత్తున అధికారులు, ప్రజాప్రతినిధులు ఒడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించారు. పాఠశాలలో చేరిన 118 మంది విద్యార్థులు ఉపాధ్యాయుల కొరతతో వెనురిగుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 78కి పడిపోయింది. మండలంలోని పెంబట్ల సర్పంచ్ గుర్నాథం లక్ష్మిమల్లారెడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థు సంఖ్యను పెంచేందుకు గ్రామానికి వచ్చే ఇతర ప్రైవేట్ పాఠశాలల బస్సులను నిలిపివేశారు. గ్రామసభ నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విధంగా అవగాహన కల్పించారు. దీంతో ప్రైవేట్ పాఠశాలను తలపించేలా 118 మంది విద్యార్థులు చేరారు. ప్రస్తుతం పాఠశాలలో ఉన్నది ఇద్దరే ఉపాధ్యాయులు. విద్యార్థులకు బోధించేందుకు ఉపాధ్యాయులు అవసరమని సర్పంచ్ గుర్నాథం లక్ష్మిమల్లారెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా డీఈవో ఉత్తర్వులు రేచపల్లి నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఇక్కడికి బదిలీ చేశారు. ప్రైవేట్ పాఠశాల మాదిరిగా నడుస్తుండడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. అంతలోనే మళ్లీ ఆ ఇద్దరు ఉపాధ్యాయులను తిరిగి యథా స్థానానికి పంపడంతో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నా ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారు. దీంతో విద్యార్థులకు బోధించే వారు లేక తల్లిదండ్రులు పిల్లలను మళ్లీ ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నారు. ప్రస్తుతం ఆ పాఠశాల విద్యార్థుల సంఖ్య 118 నుంచి 78 వరకు వచ్చింది. ఉన్నతాధికారులు వెంటనే పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

-మామిడి సాగర్, 5వ తరగతి



ఉపాధ్యాయులు లేక ప్రతీ రోజు అన్ని సబ్జెక్టులు బోధించడం లేదు. అన్ని సబ్జెక్టులను ప్రతీ రోజు బోధించే విధంగా ఉపాధ్యాయులను నియమించాలి.

ఎస్సారెస్పీ నీరు విడుదల చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్: ధర్మసముద్రం నింపడానికి ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువకు నీటిని విడుదల చేయాలని టీఆర్ఎస్ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ బుధవారం ఎస్సారెస్పీ చీఫ్ ఇంజనీర్ శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మసముద్రానికి నీటిని విడుదలకు శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. లక్ష్మీపూర్ గ్రామంలోని ఊర చెరువుకు ఎస్సారెస్పీ డి-71 కాలువ ద్వారా నింపడానికి డి-64 కాలువపై తూమును ఏర్పాటు చేయాలని కోరారు. గుట్రాజ్‌పల్లిలోని జోగిని ట్యాంక్ వద్ద బాక్స్ టైప్ డ్రాప్ నిర్మించాలని విన్నవించారు. పొలాస గ్రామానికి తాగు, సాగు నీటి వనరులను శాశ్వతంగా ఏర్పాటు చేయాలని కోరినట్లు సంజయ్ కుమార్ పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దుమ్మని బాల ముకుందం, దావ సురేష్ తదితరులు ఉన్నారు

విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

జగిత్యాల అర్బన్: జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల నెలవారీ విద్యుత్ బిల్లుల్లో హెచ్చు తగ్గులు, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికను ఏర్పాట్లు చేసినట్లు ట్రాన్స్‌కో డీఈ వి.కిష్టయ్య పేర్కొన్నారు. స్థానిక డీఈ కార్యాలయంలో ఈనెల 3న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామీణ విత్తనోత్పత్తిపై అవగాహన

రాయికల్: మండలంలోని రాజనగరంలో బుధవారం వ్యవసాయాధికారులు గ్రామీణ విత్తనోత్పత్తి కింద రైతులకు పెసర పంటపై అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువుల వాడకం, పంట పెరుగుదలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. సర్పంచ్ సబావత్ సరోజ రాజన్న, వ్యవసాయాధికారి అనీల్, ఏఈవోలు రాజేష్, నరేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి

రాయికల్: గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పనులు నిర్వహిస్తున్న గ్రామసేవకులు, పారిశుద్ధ్యకార్మికులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని లోక్‌సత్తా యువజన విభాగం మండల కన్వీనర్ చింతకుంట సాయికుమార్ కోరారు. ప్రతీరోజు గ్రామాల్లోని చెత్తను తొలగించడంతో పాటు మురుగు పనులు నిర్వహించడంతో తరచూ అనారోగ్యానికి గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నారని వారికి కనీస వేతన చట్టాల మేరకు ప్రతీ నెల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజగంగారాం, రాజశేఖర్, ప్రసాద్, పురుషోత్తం, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు



సమావేశంలో మాట్లాడుతున్న బల్దియా చైర్ పర్సన్

జగిత్యాల టౌన్: బల్దియా అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని బల్దియా చైర్ పర్సన్ టి.విజయలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ నాయకులు జీవోలను చూపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు బజార్ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, బల్దియాకు అప్పగించాలని ఇటీవల ప్రభుత్వం జీవో జారీ చేసిందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక సమావేశం నిర్వహించి హుటాహుటిన కరీంనగర్‌కు వెళ్లిన బల్దియా కమిషనర్‌ను జగిత్యాలకు పిలిపించారని, సాయంత్రం ఆరు గంటలకు రైతు బజార్‌ను బల్దియాకు అప్పగిస్తూ కలెక్టర్‌తో ఉత్తుర్వులు అందించేలా చేశారని విమర్శించారు. బల్దియా అభివృద్ధి కోసం రూ.25కోట్లతో ప్రణాళిక, రూ.50 కోట్లతో మరో ప్రణాళికను రూపొందించి జూలై 7వ తేదీన జిల్లా స్థాయి అధికారులకు అందజేశామన్నారు. ఆరోపణలు చేసే ముందు టీఆర్ఎస్ నాయకులు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లో బల్దియా అన్ని రంగాల్లో ముందుంటోందని, అనేక అవార్డులను దక్కించుకుందని గుర్తు చేశారు. సమావేశంలో బల్దియా వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, కౌన్సిలర్లు పుప్పాల అశోక్, వీరబత్తిని పద్మజ, బింగి రవీందర్, కల్లేపెల్లి దుర్గయ్య, కోర్టు శ్రీనివాస్, పులి రాము, అల్లాల రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి



మొక్క నాటుతున్న ఎస్సై

రాయికల్: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎస్సై శివకృష్ణ అన్నారు. మండలంలోని కిష్టంపేటలో బుధవారం మొక్కలు నాటారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తంగెళ్ల రమేష్, నాయకులు జానగోపి, తిరుపతి గౌడ్, నారాయణ తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ గ్రామసభ

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలో బుధవారం ఉపాధిహామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఎంపీటీసీ ఏముల సింధూజమురళి, కార్యదర్శి వాసవి తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు రిలే నిరాహార దీక్షలు



రిలే దీక్షలో కూర్చున్న నాయకులు

జగిత్యాల టౌన్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఎంఐఎం, బీఎస్‌పీ, సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో దూమాల రాజ్ కుమార్, అమీనొద్దీన్, హన్మంతు, భోనగిరి లక్ష్మణ్, గంగాధర్, సుద్దాల శ్రీనివాస్, లక్ష్మణ్, స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డలకు శ్రేయస్కరం



పరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా ఉపవైద్యాధికారి

జగిత్యాల రూరల్: బిడ్డలకు శ్రేయస్కారమని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పొరండ్ల ప్రాథమిక వైద్య కేంద్రంలో గర్భిణులలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మించిన బిడ్డలకు మొదటి ఆరునెలలు ముర్రుపాలు తాగించాలని, బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. సర్పంచి జలజ, ఎంపీటీసీ సంధ్యారాణి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు, కుర్చీల వితరణ



కుర్చీలు, బెంచీలతో విద్యార్థులు

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ప్రభుత్వ ప్రాథమికపాఠశాలకు నాంపెల్లి మల్లయ్య-పద్మ దంపతులు 10కుర్చీలు, 4బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్యను ఎంఈవో నారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో నారాయణ మాట్లాడుతూ దాతలు ముందకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. కౌన్సిలర్ పుప్పాల అశోక్, ప్రధానోపాధ్యాయులు ఎ.నరేందర్, ఎస్ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

5★

కోరుట్ల

గురువారం 3 ఆగస్టు 2017

కోరుట్ల, కోరుట్ల రూరల్, కథలాపూర్

కోరుట్ల సత్తమ్మకు అభినందనలు



సత్తమ్మను అభినందిస్తున్న అధికారులు

కోరుట్ల: కోరుట్ల సత్తమ్మకు సోమవారం జగిత్యాల కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అధికారులు అభినందించారు. సుమారు 60 సంవత్సరాల వయస్సులో సత్తమ్మ కంప్యూటర్ విద్య ను నేర్చుకొని ఆదర్శంగా నిలిచినందుకు గానూ సీఎస్‌సీ ఈ గవ ర్నెన్స్ సీఈ దినేష్ త్యాగి అభినందించారు. ఈ కార్యక్రమంలో కోరు ట్ల మీ సేవా కేంద్ర నిర్వాహకుడు అంబల్ల మనోహర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ

కోరుట్ల రూరల్: మండలంలోని పెద్దాపూర్, రామారావుపల్లె ప్రభుత్వ పాఠశాలలలో మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలలో విద్యార్థులకు పలు పుస్తకాలు, నోటు బుక్కులు, పెన్నులు, ప్యాడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయికుమార్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



విద్యార్థులతో వైద్యులు, ఉపాధ్యాయులు

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూరు మోడల్ స్కూల్‌లో బుధవారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని జిల్లా అందత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు జరిపారు. మందులను ఉచితంగా అందించారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో నేత్ర వైద్య సహాయకులు సురేశ్, ప్రిన్సిపాల్ రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: మెట్‌పల్లిని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీడీఓ వెంకటేశ్ జాదవ్‌కు బుధవారం మెట్‌పల్లి మండల టీడీపీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి, పలు వురు నాయకులు వినతిపత్రం అందించారు. గతంలో రద్దయిన మెట్‌పల్లి నియోజకవర్గాన్ని తిరిగి పునరుద్ధరించాలని వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

కోరుట్లను రైల్వే జంక్షన్‌గా ఏర్పాటు చేయాలి

కోరుట్ల: కోరుట్లను రైల్వే జంక్షన్‌గా ఏర్పాటు చేయాలని బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు ఇందూరి తిరుమల వాసు అన్నా రు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోనే వస్త్ర వ్యాపారంలో అభివృద్ధి చెంది పేరుగాంచిన కోరుట్లలో రైల్వే జంక్షన్‌ను ఏర్పాటు చేయడం సముచితంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నా యకులు నరేశ్, శ్రీకాంత్, మహేశ్, క్రాంతి, నవీన్ పాల్గొన్నారు.

హరితహారం విజయవంతం

అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే

● ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

కోరుట్ల రూరల్: అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే హరితహారం విజయవంతం అవుతుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధ వారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తుమ్మనపల్లి భారతి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆ యన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ కార్య క్రమం లో భాగంగా ఇంటింటికి తాగునీరు వచ్చే సం క్రాంతి పండుగ రోజు నాటికి అందిస్తామన్నారు. శ్రీరాంసాగర్ నీటిని రైతులకు అందించడానికి కృషి చేస్తున్నామ న్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందకు వెళ్తుందన్నారు. రాష్ట్రంలోనే కోరుట్ల నియో జకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడా నికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. కాగా గొర్రెల పంపిణీపై ప్రజా ప్రతినిధులకు వైద్యాధికారి సమా చారం అందించడం లేదని సభ్యులు ఆరోపించారు. మండలంలోని మోహన్ రావుపేట గ్రామం నుంచి జాతీయ రహదారికిరువైపుల హద్దులు నిర్ణయించి హరితహారంలో మొక్కలు నాటాలని సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ సంతోష్‌కు మార్, వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, తహసీల్దార్ సత్యనా రాయణతో పాటు పలువురు అధికారులు, ప్రజా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

కోరుట్ల రూరల్: మండలంలోని వెంకటాపూర్ ఆల య అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుదవారం మండలంలోని వెంకటాపూర్‌లో వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ నూతన పాలక వర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథగా హా జరయ్యారు. అధ్యక్షుడిగా చంద్రయ్య, డైరెక్టర్లు మేకల లక్ష్మి, రాజం, బుచ్చయ్య, విష్ణు వర్ధన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడారు. ఆలయాల వల్ల ఆధ్యాత్మిక పెంపొం దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమయ్య, ఈఓ శ్రీనివాస్, అర్చకులు వెంకటరమణ,



ఎల్ఈడీ బల్బుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎంపీపీ భారతి, ఏఎంసీ చైర్మన్ నారాయణ రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బుల విక్రయ కేంద్రం ప్రారంభం

కోరుట్ల: పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల సబ్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సబ్సిడీ ఎల్ ఈడీ బల్బుల విక్రయ కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కాగా పట్టణంలో ఓ ప్రయివేటు ఆసు పత్రిని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎల్ఈడీ బల్బుల వినియోగం వల్ల బహుళ ప్రయోజనాలు అందుతా యన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్‌తో పాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం

మెట్‌పల్లి: పట్టణంలోని వేంపేట రోడ్డులో గల ఓ సంఘ భవనంలో బుధవారం నిజామాబాద్ కల్వకుంట్ల కవిత చిత్రప టానికి మెట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి కమిటీ నాయకులు క్షీరా భిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాటా ్లడారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లిల నుంచి షిర్డి, ముంబాయి, తిరుపతి తదితర ప్రాంతాలకు రైలు సర్వీసులను కల్పించడానికి ఎంపీ కవిత కృషి చేస్తుండ డాన్ని స్వాగతిస్తూ సంబరాలు నిర్వహి స్తున్నామన్నారు. రైలు సర్వీసులను కల్పించడం వల్ల రాకపోకలు పెరుగుతా యన్నారు. వసతులు మరింత మెరుగుపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి కమిటీ నాయ కులు తోకల సత్యనారాయణ, గుంటుక సదాశివ,



ఎంపీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

నాంపల్లి గట్టయ్య, పెద్ద నర్సయ్య, అశోక్, నర్సయ్య, ధనుంజయ, పుల్ల జగన్ గౌడ్, అచ్చ లింగం, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆసుపత్రికి చెందిన వైద్యులు ప్రసాద్, పూజ, శివకాంత్, సమీరా, మౌనీషా, సుష్మిత, రాజశేఖర్‌రెడ్డిలు వైద్యశిబిరంలో పాల్గొని రోగులకు సేవలను అందించారు. కాగా శిబిరాన్ని జడ్పీటీసీ సభ్యురాలు సునిత, సర్పంచ్ నేమూరి లతలు ప్రారంభించారు. శిబిరంలో 450 మందిని పరీక్షించి ఆపరేష న్లు అవసరమైన సుమారు 75 మందిని ఆ సుపత్రికి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ గూడ పాపన్న, ఉప సర్పంచ్ అశోక్‌రెడ్డి, ఎస్ఐ రామ్ నా యక్, ప్రతిమ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాంప్ర సాద్, నాయకులు జేఎన్ వెంకట్, నేమూరి సత్యనారాయణ, గూడ రమేశ్ పాల్గొన్నారు.



శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు సునిత, సర్పంచ్ తదితరులు

ఎన్‌డీఎస్‌ఎల్‌ను ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలి

● మెట్‌పల్లిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష



నిరాహారదీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: బోధన్, ముత్యంపేట, ముంబోజుపల్లి నిజాందక్కన్ షుగర్ కర్మాగారాలను ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రా ములు నివాసం వద్ద బుధవారం 187వ రోజు కాంగ్రెస్ రిలే నిరాహారదీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు బెజా రపు శ్రీనివాస్ మాట్లాడారు. ఎన్‌డీఎస్ఎల్ యూనిట్లను సర్కా రు టేకోవర్ చేసుకొని పునరుద్ధరించాలన్నారు. కర్మా గారాలను తిరిగి తెరిపించేంతవరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుదాం

● ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్‌పల్లి: రాష్ట్రంలోనే కోరుట్ల సెగ్మెంట్‌ను ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం పట్ట ణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీ పీ గురిజెల రాజు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడారు. ఎస్సారెస్పీ పరిదిలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందివ్వడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. రెండు వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారనన్నారు. ఈనెల 10న పోచంపాడులో అభి వృద్ధి పనులను ప్రారంభించనున్నారన్నారు. నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి రైతులు స్వచ్ఛందంగా తరలివెళ్లి విజయవంతం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ తాగునీరు, సాగు నీరు అభివృద్ధికి విశేష కృషి చేస్తు న్నారని కొనియాడారు. కాగా ఎంపీటీసీలకు ప్రత్యేక నిధులు కేటాయించడానికి అవసరమైన కృషి చేస్తానన్నారు. కాగా పలు సమస్యలను పలువురు ఎంపీ టీసీ సభ్యులు, సర్పంచ్‌లు ప్రస్తావించారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్ జాదవ్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో జర్నలిజం కోర్సు

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో జర్నలిజం కోర్సును ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కిషను ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 16 నుంచి నవంబర్ 16 వరకు ఉచితంగా నిర్వహించనున్నట్లు వివరించారు. కోర్సులో భాగంగా ప్రాక్టికల్, థియరీ క్లాసులు, ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా క్షేత్ర స్థాయి సందర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న డిగ్రీ చదివే మహిళలు ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు కోర్సు డైరెక్టర్ ఖాన్‌జియాను 9440743164 నంబరులో సంప్రదించాలని సూచించారు.

స్థలం కేటాయించాలి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాలలోని ఐంఎఏ హాల్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని తెలంగాణ జాగృతి జగిత్యాల నాయకులు కలెక్టర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్, మిసాక్ అహ్మద్, పవన్ కుమార్, శివ, విజయ్, గంగాధర్, రమేష్ కార్తీక్ పాల్గొన్నారు.

పొన్నం దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

మేడిపల్లి: మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఈ నెల 5న చేపట్టనున్న ఆమరణ నిరహార దీక్ష పోస్టర్‌ను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. పొన్నందీక్షకు పార్టీలకతీతంగా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూమారెడ్డి, లచ్చానాయక్, స్వామి, విజయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి

జగిత్యాల రూరల్: విద్యార్థులు కష్టపడి చదవాలని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అంతర్గాం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించారు. అనంతరం డిజిటల్ ల్యాబ్స్ అందులోని గోడలపై ఉన్న సమాచారం ఆదర్శంగా ఉందని, ఇలాగే కొనసాగించాలని అన్నారు. హెచ్‌ఎం అమినా నుజ్‌హత్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

రాయికల్: మండలంలోని ఆలూరు, వీరాపూర్, రాజనగరం గ్రామాలకు రాయికల్ మండల కేంద్రం నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఆలూరు సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి బుధవారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ డీఎంతో మాట్లాడి రాయికల్ మండల కేంద్రం నుంచి ఆలూరు,వీరాపూర్‌కు బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

టీఆర్‌ఎస్‌తో సుపరిపాలన

రాయికల్: టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం సుపరిపాలన లక్ష్యంగా విప్లవాత్మక కార్యక్రమాలు చేపడుతోందని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పడాలతిరుపతి అన్నారు. బుధవారం రాయికల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జ్ఞానోదయ డిగ్రీ కళాశాలల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం సభ్యత్వ నమోదు నిర్వహించారు. యూత్ విభాగం అధ్యక్షులు ఎలిగేటి అనీల్ కుమార్, రామాజీపేట సర్పంచ్ వాసరిరవి, నాయకులు రెబ్బాసు మల్లయ్య, ప్రసాద్, చంద్రతేజ, తిరుపతి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని కావేరి పిల్లల ఆస్పత్రిలో తెలంగాణ రాష్ట్ర పీఎంపీ అధ్యక్షుడు డాక్టర్ రాజగోపాలాచారి ఆధ్వర్యంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మోర సుమన్, రోజాలు ముర్రుపాల విశిష్ఠత, తల్లిపాల వల్ల వచ్చే ప్రయోజనాలపై వివరించారు. జిల్లా ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి, వైద్యులు రాజశేఖర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోనే ఆదర్శం

సారంగాపూర్: జిల్లాలోనే సారంగాపూర్ కస్తూర్బా విద్యాలయం ఆదర్శమని జిల్లా డీఈవో కార్యాలయ సెక్టోరియల్ అధికారి ఆనందం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ప్రత్యేకాధికారి శిరిషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

108 తిప్పలు

జగిత్యాల టౌన్: జిల్లాలో 108 సేవలు సకాలంలో అందుతున్నా సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారు. పార్కింగ్ స్థలం, వాహనాల కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు ప్రమాదాలు సంభవించిన సందర్భంలో దూరం ఎక్కువ కావడంతో క్షతగాత్రులు 108 వచ్చే వరకు నిరీక్షించాల్సి వస్తోంది. వాహనాలు పార్కింగ్ చేసేందుకు సరైన స్థలం లేకపోవడంతో ఆస్పత్రుల పరిసరాలే పార్కింగ్ స్థలాలుగా మారాయి. అంబులెన్స్ ఉన్న మండలాల్లో ప్రత్యేక సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంగా మారినా 108 వాహనాల సంఖ్య మాత్రం పెరగలేదు.

● 18 మండలాలు ఆరు అంబులెన్స్‌లు

జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపాలిటీలతో పాటు 15 మండలాలు ఉన్నా కేవలం ఆరు అంబులెన్స్‌లు మాత్రమే రోగులకు సేవలందిస్తున్నాయి. జగిత్యాలలో ఉన్న అంబులెన్స్ కార్యాలయం ధరూర్ క్యాంప్‌లో ఉంది. భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాలలో ఉన్న అంబులెన్స్ జగిత్యాల పట్టణంతో పాటు, జగిత్యాల రూరల్, గొల్లపల్లి, సారంగాపూర్ మండలాల్లోని రోగులకు సేవలందిస్తోంది.



జగిత్యాలలోని 108 కార్యాలయం

మల్యాలలో ఉన్న అంబులెన్స్ పెగడపల్లి, కొడిమ్యాల మండలాలకు, ధర్మపురిలో ఉన్న 108 అంబులెన్స్ బీర్‌పూర్, వెల్గటూర్, బుగ్గారం మండలాలకు వెళ్తూ సేవలు అందిస్తోంది. కోరుట్లలో ఉన్న 108 కథలాపూర్, మేడిపల్లి మండలాలకు, మెట్‌పల్లిలో ఉన్న 108 ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలకు, రాయికల్‌లో ఉన్న 108 రాయికల్‌తో పాటు మల్లాపూర్ మండల ప్రజలకు సేవలందిస్తోంది. 18 మండలాలకు ఆరు అంబులెన్స్‌లు ఉండడంతో సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్క అంబులెన్స్ సగటున రోజుకు నాలుగు నుంచి ఐదు కేసులను టేకాఫ్ చేస్తూ సంబంధిత ఆస్పత్రులకు రోగులను సకాలంలో చేరుస్తూ సేవలు అందిస్తున్నారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి వంటి పెద్ద పెద్ద పట్టణాలకు మరిన్ని అంబులెన్స్‌లు అవసరమని, నేటికీ మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బంది పేర్కొంటున్నారు.

● పెరిగిన ఆదరణ..

జిల్లాలో 108కు ఆదరణ పెరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రభుత్వం ఇటీవల అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకాలను ప్రవేశపెట్టింది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భిణులు 108 సేవలను ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. ఇదే సమయంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో వాహనాలు ఒక చోటు నుంచి మరొక చోటుకు వెళ్తుండంతో రవాణా భారం పెరిగి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం దృష్టిసారించాలని కోరుతున్నారు.

సంస్థకు వివరించాం..

వసంత్ కుమార్,
108 ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, జగిత్యాల



జిల్లాలో 108 సేవలపై జీవీకే ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు వివరించాం. మరిన్ని వాహనాలు సమకూర్చాలని తెలియజేశాం. జగిత్యాల, గొల్లపల్లి మండలాలకు త్వరలోనే వాహనాలు రానున్నాయని వివరించారు. దీంతో మరిన్ని సేవలు అందించేలా చర్యలు చేపడుతాం.

ఉత్తమ సేవలు అందిస్తున్నాం..

కుమార స్వామి,
108 పైలెట్, జగిత్యాల



గర్భిణులు, రోడ్డు ప్రమాద బాధితులు, ఆత్మహత్యాయత్నం, పాము కాటుకు గురైన వారికి, గుండెపోటు, జ్వర బాధితులకు సేవలను అందిస్తున్నాం. ఇటీవల గుర్తించిన ప్రభుత్వం జగిత్యాలలోని ఇద్దరు పైలెట్లకు క్యాష్ అవార్డులతో పాటు మెడల్స్‌ను అందజేసింది.

మరిన్ని వాహనాలు సమకూర్చాలి..

-రాజగోపాల చారి,
పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు, జగిత్యాల



జిల్లాలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి. ఆరు అంబులెన్స్‌లు మాత్రమే జిల్లాలో అందుబాటులో ఉన్నాయి. జిల్లాకు మరో ఆరు కేటాయించాలి. ప్రభుత్వాస్పత్రుల్లో రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అంబులెన్స్ సేవలు కూడా పెంచాలి.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల అర్బన్: శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాల్లో జగిత్యాలకు చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎస్‌వీ డిగ్రీ కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాడెంట్ ఎం.నవీన్‌రెడ్డి, డీన్ జి.మునీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏవో శంకరయ్య, అధ్యాపకులు అభినందించారు.

● అవంతి డిగ్రీ కళాశాలలో..

స్థానిక అవంతి డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ప్రతిభ చూపిన కరస్పాడెంట్, ప్రిన్సిపాల్ ఎం.జయచంద్రా రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

● శ్రీ వైష్ణవి కళాశాలలో...

స్థానిక శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభను కనబరిచారు. వీరిని జేఎన్‌టీయూ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎన్‌వీఎస్ రాజు, కళాశాల యాజమాన్యం చెట్‌పెల్లి సుధాకర్, చిట్ల సుధీర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, కిరణ్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.

● నలంద డిగ్రీ కళాశాలలో...

స్థానిక నలంద డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాడెంట్ శ్రీపాద నరేష్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

బాధిత కుటుంబానికి బీజేపీ నేత ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ఆది శ్రీనివాస్

మేడిపల్లి: ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన కొండాపూర్‌వాసి జంగిలి గంగాధర్ కుటుంబానికి బీజేపీ నేత ఆది శ్రీనివాస్ బుధవారం ఆర్థిక సాయం చేశారు. మృతుడు గంగాధర్‌కు భార్య, ఐదుగురు ఆడపిల్లలు ఉన్నారు. స్పందించిన ఆది శ్రీనివాస్ మృతుడి భార్యకు రూ.8 వేల నగదు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.4 వేలు ఇస్తానన్న పారితోషికం ఈ ఏడాది ఖరీఫ్ నుంచే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్థానిక నాయకుల వైఫల్యంతో సూరమ్మ చెరువు నిర్మాణంలో జాప్యం జరిగిందన్నారు. సూరమ్మ చెరువు నిర్మాణం జరిగి ఉంటే మేడిపల్లి మండలానికి సాగునీరు వచ్చేదన్నారు.

జిల్లెల్ల ఘటనపై ప్రభుత్వం స్పందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బండ శంకర్

జగిత్యాల టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జిల్లెల్ల ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండ శంకర్ డిమాడ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం తనయుడు కేటీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్ల జిల్లాలో దళితులపై దాడులు జరుగడం దారుణమన్నారు. ఈ సంఘటనలో బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలన్నారు. పార్లమెంట్ మాజీ స్పీకర్ మీరా కుమార్ సిరిసిల్ల బాధితులను పరామర్శించారని, మంత్రి కేటీఆర్ బాధితులను పరామర్శించక పోవడం బాధాకరమన్నారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రఘువీర్ గౌడ్, కొత్తకొండ రవి గౌడ్, నేహాల్, బైరి శ్రీనివాస్ గౌడ్, రియాజ్, మల్లేష్, కిరణ్ పాల్గొన్నారు

హరితహారంలో భాగస్వాములు కావాలి



మొక్క నాటుతున్న ఎస్సై కిరణ్ కుమార్

జగిత్యాల రూరల్: హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలని జగిత్యాల రూరల్ ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మూడో హరితహారంలో భాగంగా జాబితాపూర్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం లక్ష్మి, ఎంపీటీసీ సువర్ణ, ఉప సర్పంచ్ మారు లక్ష్మి, గంగారెడ్డి, వీపీవో మహేష్, యూత్ సభ్యులు సతీష్, జలంధర్, సంతోష్, మహేష్, శ్రీను పాల్గొన్నారు.

ఆయన కళ్లు సజీవం

రాయికల్: గుండెపోటుతో రాయికల్‌కు చెందిన బూస శంకరయ్య బుధవారం మృతి చెందగా ఆయన కళ్లు మాత్రం సజీవంగా మిగిలాయి. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆయన కళ్లను కుటుంబసభ్యులచాధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులు సేకరించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య, మోరహన్మాండ్లు, కాటిపెల్లి గంగారెడ్డి, ఆదిరెడ్డి, వాసం ప్రసాద్, కూరగాయల రవి ఉన్నారు.

కట్టలు తెగిన కన్నీళ్లు..


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కరీంనగర్ క్రైం : ఒకవైపు మానని గాయాలతో నిల్చోలేని పరిస్థితి.. మరోవైపు కుటుంబ సభ్యులు, ఆప్తులను చూసి ఏడుపును ఆపుకోలేక బోరుమన్నారు. చేయని తప్పుకు మాకు ఈ శిక్ష విధించడం ఎంత వరకు సమంజసమని బాధితుల ప్రశ్నిస్తున్నారు. మేము ప్రాణాలతో ఉంటామని అనుకోలేదని ఒకరు.. తనపై ఐదు లాఠీలు విరిగే వరకు కసిగా కొట్టారని ఇంకొకరు.. కులం పేరుతో దూషిస్తూ పోలీసులు కొట్టిన దెబ్బలను చూపిస్తూ మరొకరు.. కరెంట్‌షాక్, లాఠీ దెబ్బలు, రోకలిబండలు రకరకాల చిత్రహింసలకు గురిచేస్తూ మత్తు ఇంజక్షన్లు ఇస్తూ మళ్లీమళ్లీ కొడుతూ నాలుగు రోజులు నరకం చూపారని మరొకరు తమ బాధతలను తెలిపారు. నేరెళ్ల ఘటనలో నిందితులుగా ఉన్న ఎనిమిది మందికి కరీంనగర్ కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.. వారు బుధవారం రాత్రి కరీంనగర్ జైలు నుంచి విడుదలయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 2న నేరెళ్ల వద్ద లారీల దహనం కేసులో 4వ తేదీ అర్ధరాత్రి సిరిసిల్ల పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని ఒక కళాశాలలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు సిరిసిల్ల సీసీఎస్ ఎస్‌ఐ, 18 మంది డిస్ట్రిక్ట్ గార్డ్స్, ఎస్పీ స్వయంగా వచ్చి విపరీతంగా కొట్టారన్నారు. 8వ తేదీన కరీంనగర్ జైలుకు తీసుకురాగా జైలు సూపరింటెండెంట్ తమ గాయాలను చూసి వెనక్కి పంపించగా సిరిసిల్లకు తరలించి ఆసుపత్రి నుంచి రిపోర్టు తీసుకు వచ్చి 9వ తేదీన జైలులో రిమాండ్ చేశారని తెలిపారు. 12వ తేదీన తమ ఆరోగ్య పరిస్థితి గమనించిన జైలు సూపరింటెండెంట్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారన్నారు. కోర్టులో పోలీసులు కొట్టిన దెబ్బల గురించి చెప్పవద్దని, ఒకవేళ చెబితే కుటుంబ సభ్యుల్లో మహిళలపై వ్యభిచారం కేసులు, పురుషులపై గంజాయి, రౌడీషీట్ కేసులు నమోదు చేసి ఎన్‌కౌంటర్లు చేస్తామని పోలీసులు బెదిరించినట్లు బాధితులు రోదిస్తూ తెలిపారు.

● నేరెళ్లకు చెందిన కోల హరీష్ మాట్లాడుతూ తానని నేరెళ్ల వద్ద రోడ్డు ప్రమాదంలో భూమయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని చూడటానికి వెళ్లానని, అక్కడ జరిగిన లారీల దహనం ఘటనతో తనకెలాంటి సంబంధం లేదని తెలిపాడు. 4న అర్ధరాత్రి నాలుగు జీపులు, ఒక బస్సులో పోలీసులు నేరెళ్ల గ్రామానికి వచ్చి తనను బలవంతంగా వాహనంలో ఎక్కించుకొని వెళ్లారని తెలిపాడు. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికించారన్నాడు. 4న అర్ధరాత్రి నుంచి 7వ తేదీ వరకు కులం పేరుతో దూషిస్తూ ఎస్‌ఐ రవీందర్, కానిస్టేబుళ్లు నాలుగు లాఠీలు విరిగే వరకు కొట్టారని తెలిపారు.

● నేరెళ్లకు చెందిన పసుల ఈశ్వర్ మాట్లాడుతూ పోలీసులు తనను రహస్య ప్రాంతానికి తీసుకుపోయి చితకబాదారని, 5వ తేదీన సిరిసిల్ల ఎస్పీ తనపై లాఠీతో తీవ్రంగా కొట్టాడని తెలిపాడు. కొట్టిన విషయాన్ని కోర్టులో చెబితే వ్యభిచారం, గంజాయి కేసులు నమోదు చేసి ఎన్‌కౌంటర్ చేస్తానని ఎస్పీ బెదిరించడంతో కోర్టులో భయంతో చెప్పలేదని అన్నాడు. తమకు పోలీసులతో ప్రాణగండం ఉందని, రక్షణ కల్పించాలని వేడుకున్నాడు. తనకు కరెంట్ షాక్ కూడా ఇవ్వడంతో తట్టుకోలేక పోయానని, ప్రాణాలతో బయట పడతానని అనుకోలేదని అన్నాడు.

● గంధం గోపాల్ మాట్లాడుతూ 15 రోజుల కిందటనే లారీ ప్రమాదంలో తన సోదరుడు గంధం మల్లేశం మృతిచెందాడని రోదిస్తూ తెలిపాడు. లారీల దగ్ధంలో తనకు ఎలాంటి సంబంధం లేదని అయినా కూడా తనను పోలీసులు అదుపులోకి తీసుకొని మత్తు ఇంజక్షన్లు ఇస్తూ నాలుగు రోజులపాటు తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశారని, విషయాన్ని బయటకు చెబితే ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరించారని తెలిపా డు.

● నేరెళ్ల మాజీ సర్పంచ్ బానయ్య మాట్లాడుతూ ఇసుక మాఫియా ఆగడాలతో లారీ ప్రమాదాల్లో చాలా మంది మరణించారని అయినా కూడా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. జూలై 2వ తేదీన ఎరుకల భూమయ్య మృతిచెందిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు, సిరిసిల్ల సీఐలకు ఫోన్ ద్వారా తెలియజేశానని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులతోపాటు మూడు గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకొని లారీలను దహనం చేశారని, తనకు ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేదని తెలిపాడు. 4న అర్ధరాత్రి ఇంటికి వచ్చిన పోలీసులు తనను అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతానికి తరలించి 8 మంది బట్టలు విప్పించి లాఠీలు, రోకలిబండలు, కరెంట్ షాక్‌లతో చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. 5న ఎస్పీ తమ వద్దకు వచ్చి బానయ్య ఎవరని పిలిచి కులం పేరుతో దూషించి లాఠీలతో చితకబాదారన్నాడు.

ఈ సందర్భంగా బాధితులందరు మాట్లాడుతూ కూలి చేసుకునే మా కుటుంబాలు నెలరోజులపాటు ఊరు కాని ఊరు వేములవాడలో ఎలా బతకాలన్నారు. జైలు నుంచి నేరెళ్ల ఘటన బాధితులు విడుదలవుతున్న విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు పొన్నం ప్రభాకర్, తదితరులు జైలు వద్దకు చేరుకొని బాధితులను ఓదార్చారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న బాధితుల గాయాలు 28 రోజుల తర్వాత మానకుండా అలాగే ఉండడంతో బాధితులు నడవడానికి ఇబ్బంది పడు తున్నారు. నెల రోజులపాటు వేములవాడ విడిచి బయ టకు వెళ్లరాదని కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో రాజన్న సిరిసిల్ల బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ వేములవాడలో నెల రోజులపాటు వసతి, భోజనం ఏర్పాటు చేశారు. జైలు నుంచి విడుదలైన బాధితులను వేములవాడ వరకు బస్సును ఏర్పాటు చేశారు. సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ బాధితులను పోలీసులు కొట్టలేదని చెబుతున్న అధికారులు 15 రోజులపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎందుకు చికిత్స నిమిత్తం ఉంచారని ఆయన ప్రశ్నించారు. ఘటనకు బాధ్యులైన ఎస్పీ, ఎస్‌ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు. రాజకీయ పార్టీలు బాధితులకు న్యాయం అందించడానికి పోటీ పడుతున్నాయని అంతేకాని మైలేజ్ కోసం కాదన్నారు.

● ప్రభుత్వం ఎస్పీని వెనకేసుకొస్తుంది...

బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి


నేరెళ్ల ఘటనలో అమాయకులను చిత్రహింసలు పెట్టిన ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలి. ఎస్సీ కమిషన్, హైకోర్టు నుంచి ఎస్పీని, పోలీసులను ప్రభుత్వం కాపాడలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అమాయకులపై కేసులు ఎత్తివేసి ఎస్పీతోపాటు బాధ్యులైన పోలీసులను సస్పెండ్ చేయాలి. న్యాయం జరిగే వరకు బాధితులకు అన్నిరకాలుగా అండగా ఉంటాం.

● భారీగా చేరుకున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు..

నేరెళ్ల ఘటన బాధ్యులు 8 మంది విడుదల అవుతున్నారని తెలుసుకున్న బీజేపీ, కాంగ్రెస్, సీపీఎంలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా జైలు వద్దకు చేరుకున్నారు. ముఖ్య నాయకులను మాత్రమే జైలు ఆవరణలోకి అనుమతించగా జైలు పెట్రోల్ బంక్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అందరిని అక్కడే నిలువరించారు. సాయంత్రం 5 గంటల నుంచి మీడియా, రాజకీయ పార్టీల నాయకులు, జైలు వద్దనే వేచి ఉండగా రాత్రి 8:10 గంటలకు బాధితులను విడుదల చేశారు. బాధితులకు ముగ్గురు న్యాయవాదులు వేర్వేరుగా పూచీకత్తులు సమర్పించటం, బెయిల్ ఉత్తర్వులు పొందటంతో జైలుకు అందరి బెయిల్ ఒకేసారి రాలేదు.

వైద్య చికిత్సలు అందించాలి...

- కోల దేవయ్య, నేరెళ్ల బాధితుడు హరీష్ తండ్రి



నేరెళ్ల ఘటనలో పోలీసులు నా కొడుకును అన్యాయంగా ఇరికించారు. ఇప్పటికి గాయాలతో బాధపడుతున్నాడు. బెయిల్ వచ్చినా కూడా లాభం లేకుండా పోయింది. కూలీనాలి చేసుకునే వాళ్లం నెలరోజులపాటు వేములవాడలో ఎలా బతుకుతాం.

● కేసులు ఎత్తివేసి న్యాయం చేయాలి

పసుల రాజయ్య, నేరెళ్ల బాధితుడు ఈశ్వర్ తండ్రి



కూలీ బతుకులు మావి ఊరువిడిచి వేములవాడలో నెల రోజులు ఉండాలంటే ఎలా సాధ్యమవుతుంది. ఇది ధర్మం కాదు. పోలీసుల కేసు నుంచి విముక్తి కలిగించాలి. కేసులు ఎత్తివేసి న్యాయం చేయాలి.

● తండ్రి కోసం పిల్లలు ఏడుస్తున్నారు..

కవిత, (బాధితుడు మహేష్ భార్య), రాంచంద్రాపూర్



నాన్న ఎక్కడున్నాడని పిల్లలు అడిగితే 28 రోజు ల నుంచి తాను వస్తాడంటూ నిత్యం బుజ్జగిస్తున్నాను. నెల రోజుల పాటు వేములవాడలో ఉండాలంటే మా బతుకులు ఏమైపోతాయి. కూలీనాలీ చేసుకుని బ తికే మా పై తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు స మంజసం. మాకు న్యాయం జరిపించాలి.

● కష్టం చేస్తేనే బతుకుతాం...

గందం లావణ్య (గంధం గోపాల్ భార్య), నేరెళ్ల



నిత్యం కూలీకి వెళితేనే పూటగడిచేది. భర్త జైలుకు వెళితే భార్యపిల్లలం ఏమి కావాలి. ఇప్పుడు నెల రోజుల వరకు ఇంటికి రాకుండా షరతులు పెట్టడం బాధాకరం. గోపాల్ శ్వాసతీసుకోవటానికి కష్టం అవుతున్నది. వైద్యం సేవలు అందించి ఆదుకోవాలి.

● మెరరుగైన వైద్యం అందించాలి

చెప్యాల మాధవి(బాలరాజు భార్య), నేరెళ్ల

కనీసం నడవలేని స్థితిలో ఉన్న తన భర్తకు ప్రభుత్వం వైద్యం చేయించాలి.



పేదలపై పోలీసులు ఇంతదారుణంగా ప్రవర్తించటం క్షమించరానిది. అర్ధరాత్రి పోలీసులు ఇంటికి వచ్చి వాహనంలో తీసుకుపోయారు. నాలుగు రోజుల పాటు అడ్రస్ తెలియకుండాచిత్రహింసలకు గురి చేశారు.

బాలుడి ప్రాణం తీసిన టీవీ రియాల్టీ షో..!

కిరోసిన్ ఊదుతూ.. ప్రమాదానికి గురై, చికిత్స పొందుతూ మృతి


విశ్వనాథ్(ఫైల్ ఫోటో)

మంథని: వినోదాన్ని పంచాల్సిన టీవీల్లో కార్యక్రమాలు ప్రాణాలు తీస్తున్నాయి. అవగాహన లేకుండా ప్రమాదకరమైన రియాల్టీ షో అనుకరిస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక హనుమాన్‌నగర్‌లో రియాల్టీ షో ప్రయోగం వికటించి దాసరి విశ్వనాథ్(12) అనే బాలుడు మృతి చెందాడు. గత 31న దాసరి భూదేవి-లచ్చయ్యల ఇంట్లో ఎవరూ లేరు. అదే సమయంలో ఓటీవీలో వస్తున్న రియాల్టీ షో చూసిన వారి మనుమడు కాశీవిశ్వనాథ్ నోట్లో కిరోసిన్ పోసుకొని ఊదే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో అగ్గి పుల్ల గీకడంతో ప్రమాదవశాత్తు కిరోసిన్‌కు అంటుకుంది. దీంతో విశ్వనాథ్ శరీరానికి మంటలు అంటుకోవడంతో తట్టుకోలేక ఆరుపులు పెట్టాడు. ఇది గమనించిన చుట్టుపక్కల వారు ఇంట్లోకి వచ్చారు. కాలుతున్న బాలుడిని ఆసుపత్రికి తరలించారు. 70 శాతం వరకు కాలిన శారీరంతో పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల పాటు చికిత్స పొందిన విశ్వనాథ్ బుధవారం మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి. విశ్వనాథ్ ప్రమాదానికి గురైన తీరుపై కుటుంబ సభ్యులు స్పందించడం లేదు. తమకు బాలుడి మృతిపై ఎలాంటి పిటిషన్ ఇవ్వలేదని, మృతి చెందినట్లు మాత్రమే ఆసుపత్రి నుంచి సమాచారం వచ్చిందని, సంఘటను సబంధించిన పూర్తి వివరాలు స్పష్టంగా తెలియరాలేదని ఎస్‌ఐ ఉపేందర్‌రావు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

దంపతులకు తీవ్ర గాయాలు.. భర్త మృతి


తీవ్ర గాయాలపాలైన రమేశ్.. గాయాలపాలైన ఎల్లమ్మ

బోయినపల్లి : పొట్టకూటి కోసం పల్లె గ్రామాలను తిరుగుతూ తల వెంట్రుకలు సేకరించే వ్యాపారం చేసి తిరిగి ఇంటికి వెళ్తున్న దంపతులను విధి వెంటాడింది. మద్యం తాగిన డ్రైవర్ లారీని అజాగ్రత్తగా నడిపి ఆ దంపతులు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులిద్దరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భర్త మృతి చెందాడు. కరీంనగర్ పట్టణంలోని కిసాన్‌నగర్‌కు చెందిన పస్త రమేశ్ (35) అతని భార్య ఎల్లమ్మలు పల్లెగ్రామాల్లో ఇంటింటి కి తిరుగుతూ తల వెంట్రుకల వ్యాపారం చేస్తారు. బుధవారం బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వారి చిరువ్యాపారా న్ని ముగించుకుని తిరిగి వెళ్తున్నారు. వెంకట్రావుపల్లి వద్ద కరీంనగర్ నుంచి వస్తున్న లారీ వీరిద్దరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టింది. దీంతో దంపతులిద్దరు కిందపడిపోగా రమేశ్ రెండు కాళ్లపై లారీ టైర్లు వెళ్లడంతో కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. ఎల్లమ్మకు కూడా తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. రమేశ్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. డ్రైవర్ మహ్మద్ సికిందర్‌ను స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక లారీ ఢీకొని రైతు మృతి

ముస్తాబాద్ : వ్యవసాయ సామగ్రి కోసం ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా పోత్గల్ గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం ఇసుక లారీ ఢీకొనడంతో గన్నె శంకరయ్య (60) అనే రైతు మృతి చెందాడు. గన్నెవానిపల్లె గ్రామానికి చెందిన శంకరయ్య వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంపై ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని వస్తుండగా పోత్గల్ శివారులో ఇసుక లారీ ఢీ కొనడంతో రోడ్డు పక్కన ఉన్న కందకంలో పడిపోయాడు. శంకరయ్యకు తీవ్ర గాయాలు, కొడుకు సతీష్‌కు స్వల్పగాయాలయ్యాయి. శంకరయ్యను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా సాయంత్రం మృతి చెందాడు.

శ్రీరాంసాగర్‌కు మహర్దశ

● ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు ● కాలువల ఆధునీకరణ, ఎత్తిపోతల కోసం రూ.1090 కోట్లు
● షానగర్, కొండాపూర్, రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌస్‌ల నిర్మాణం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు మహర్దశ సంతరించుకోనుంది. ఎల్లంపెల్లి నుంచి ఎస్సారెస్పీలోకి నీరు నింపేందుకు ప్రభుత్వం సంకల్పించింది. కాలువల ఆధునికీకరణతోపాటు ఎత్తిపోతల కింద నీటిని మళ్లించేందుకు ప్రభుత్వం రూ.1090 కోట్ల నిధులను కేటాయించింది. టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఈ నెల 10న పోచంపాడ్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 4.50 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరందించాలనే లక్ష్యంతో షానగర్, కొండాపూర్, రాజేశ్వర్‌రావుపేలో పంపుహౌజ్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఏడాది పాటు కాకతీయ కాలువలు నీటితో కలకలలాడనున్నాయి. శ్రీరాంసాగర్‌లోకి వచ్చే మిగులు జలాలను దిగువనున్న మెట్ట ప్రాంతాలకు తరలించే ఉద్దేశ్యంతో నిర్మించిన వరద కాలువ ఇకపై శ్రీరాంసాగర్‌ను నింపే కాలువగా మారనుంది. ఎగువ నుంచి వరద నీరు రాని సందర్భంలో ఎల్లంపెల్లి ప్రాజెక్ట్ నుంచి వరద కాలువ ద్వారా శ్రీరాంసాగర్‌లోకి ఎత్తిపోయాలని ప్రభుత్వం పథకం రూపొందించింది. కాళేశ్వరం నుంచి సుందిళ్లకు, తదుపరి అన్నారం, ఎల్లంపెల్లి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోస్తారు. తర్వాత ఎల్లంపెల్లి నుంచి మధ్య మానేరు ఎత్తిపోతల పథకంలో భాగంగా రామడుగు మండలం షానగర్ వద్ద 102 కి.మీ. వద్ద గల వరద కాలువలో నీటిని పోస్తారు. ఇక్కడ గేట్లతో కూడిన అడ్డుకట్ట ఏర్పాటు చేసి 30 మీటర్ల నీటిని వరద కాలువలో నిల్వ చేస్తారు. దిగువన గల మధ్య మానేరులోకి గ్రావిటీ కాలువ ద్వారా నీటిని తరలిస్తారు. అవసరమున్నప్పుడు గేట్లను మూసివేసి వరద కాలువలో నిలిచి ఉండే నీటిని ఎగువకు మళ్లీ వరద కాలువలోకే ఎత్తిపోస్తారు. ఇందుకుగాను మేడిపల్లి మండలం కొండాపూర్ వద్ద, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్ రావుపేట వద్ద


ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేటలో వరద కాలువ

మరో రెండు గేట్లతో కూడిన అడ్డుకట్టలను నిర్మిస్తారు. షానగర్ వద్ద నుంచి మేడిపల్లి మండలం కొండాపూర్ వరకు ఒకసారి, ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేట వరకు మరోమారు వరద కాలువలోనే ఎత్తిపోసిన తర్వాత మూడోసారి శ్రీరాంసాగర్‌లోకి ఎత్తిపోస్తారు. ప్రతి రోజు ఒక టీఎంసీ చొప్పున 60 రోజుల పాటు 60 టీఎంసీలను ఎస్సారెస్పీలోకి ఎత్తిపోసేలా ప్రభుత్వం రూపకల్పన చేసింది. ఈ మేరకు జీవోఆర్‌టీ నెం.443 ద్వారా ఏప్రిల్ 20, 2017న మంజూరు వచ్చింది. ఇందుకు వరద కాలువ లైనింగ్, కట్టల బలోపేతం తదితరాలకు రూ.1,067 కోట్లను మంజూరు ఇచ్చిన ప్రభుత్వం టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేసింది.

● వరద కాలువ ద్వారా ఎస్సారెస్పీలోకి నీరు..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో మిగులు నీటిని గోదావరిలోకి వదలకుండా వరద కాలువకు మళ్లించి భూగర్భ జలాలను పెంచాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిన వరద కాలువ ద్వారా ఇప్పుడు నీటిని ఎస్సారెస్పీలోకి మళ్లించే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2005లో నిర్మాణం ప్రారంభమైన ఇందిరమ్మ వరద కాలువ 22 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉంది. వరద కాలువ ప్రాథమిక అంచనా స్వయం రూ.4,280 కోట్లు ఉండగా, గత ఏడాది వరకు రూ.4,640 కోట్లను వెచ్చించారు. ప్రస్తుతం రూ.1,067 కోట్లతో వరద కాలువను రివర్స్ పంపింగ్‌కు అనుకూలంగా తీర్చిదిద్దనున్నారు. 3 పంపుహౌజ్‌ల నిర్మాణానికి 50 ఎకరాల భూమిని సేకరించి, 15 పంపులతో నీటిని ఎత్తిపోస్తారు. ఇప్పటివరకు భూ సేకరణ పూర్తి కాలేదు. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో పంపుహౌజ్ నిర్మాణ పనులు చేపట్టనుండగా, ఇప్పటివరకు అక్కడ ఎలాంటి ఏర్పాట్లు లేవు. ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వర్‌రావుపేటలో పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ కూడా 15 ఎకరాల భూమిలో పంపుహౌజ్ నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండగా, రైతులకు ఇప్పటివరకు పరిహారం అందించలేదు. ఈ నెల 10న సీఎం కేసీఆర్ పోచంపాడ్‌లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాజేశ్వర్‌రావుపేటలో పంపుహౌజ్ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇప్పటికే వరద కాలువ పక్కన భూమిని చదును చేయడంతో పాటు పెద్ద ఎత్తున వాహనాలు కూడా చేరుకున్నాయి. భూమి చదును చేస్తున్న సమయంలోనే భూములు కోల్పోయిన రైతులు పరిహారం ఇవ్వకుండా ఎలా చేస్తారంటూ పనులు అడ్డుకున్నారు.

డిగ్రీ సెకండ్ సెమ్ ఫలితాలు విడుదల

శాతవాహన యూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో మేలో నిర్వహించిన డిగ్రీ సెకండ్ సెమ్ సీబీసీఎస్ పరీక్ష ఫలితాలను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ టి భరత్ బుధవారం విడుదల చేశారు. బీఏ బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఏ(ఎల్) ఫలితాల్లో 28 శాతం ఉత్తీర్ణత సాధించారని, 2,156 మంది డిటేన్డ్ (అనర్హత) పొందినట్లు ఆయన వివరించారు. బీఏలో 21, బీకాం24.62, బీఎస్సీ33.30, బీబీఏ47.12, బీఏ(ఎల్)ల13.79 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫలితాల వివరాలు శాతవాహన యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

4న ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక పోటీలను ఈనెల4న నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి అండర్-14, 16, 18, 20 విభాగాల్లో బాల, బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు తిరుపతి, నందెల్లి మహిపాల్, సంయుక్త కార్యదర్శి కడారి రవి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను 12,13 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాషస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువపత్రంతోపాటు ఒక పాస్‌పోర్టు సైజు ఫొటోతో 9 గంటలకు హాజరు కావాలని వారు కోరారు.

డిజిటల్ విధానంతో
దోచుకుంటున్న డిస్ట్రిబ్యూటర్లు

● తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ రామకృష్ణగౌడ్

జగిత్యాల టౌన్: రాష్ట్రంలోని సినిమా థియేటర్లలో డిస్ట్రిబ్యూటర్లు డిజిటల్ పేరుతో దోచుకుంటున్నారని తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ శుభకార్యానికి రామకృష్ణ గౌడ్ హాజరై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో 2,200 సినిమా థియేటర్లు ఉన్నాయన్నారు. డిజిటల్ పేరుతో ఒక్కో థియేటర్‌లో వారానికి రూ.11 వేల చొప్పున డిస్ట్రిబ్యూటర్లు వసూలు చేయడం బాధాకరమన్నారు. నిజానికి సినిమాను డిజిటల్‌లో చూపించేందుకు కేవలం రూ.2500 మాత్రమే ఖర్చు అవుతుందని తెలిపారు. చిన్న నిర్మాతలకు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండగా ఉంటూ సినిమాల రిలీజ్ కోసం పాటుపడేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. సురేష్ బాబు, అల్లు అరవింద్, రమేష్ ప్రసాద్‌లాంటి నిర్మాతల చేతుల్లోనే తెలుగు రాష్ట్రాల సినిమా థియేటర్లు ఉన్నాయని, ఇండస్ట్రీలో వారిదే పైచేయిగా మారిందని చెప్పారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణకు చెందిన నిర్మాతలు పోటీ చేసి ఈసీ మెంబర్లుగా గెలుపొందామని వివరించారు. రాబోయే రోజుల్లో తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో తెలంగాణదే ఆధిపత్యం జరిగేలా ఇప్పటి


ప్రతాని రామకృష్ణ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు సినిమాపై ప్రస్తుతం జీఎస్టీ ప్రభావం పడిందని, దీంతో చిన్న సినిమాలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. థియేటర్లలో అధిక ధరలకు తిను బండారాలు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులు అధికమయ్యాయని, వాటిని నిరోధించడానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం రెండోసారి తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్‌గా ఎన్నికయిన రామకృష్ణ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గుడాల రాజేష్ గౌడ్, కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ అధినేత గుండేటి రాజు, టీడీపీ నాయకుడు గాజుల నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జీవితాన్ని గెలిచాడు..

- పది ఇప్పటికీ పాస్ కాకున్నా ఆర్డీవోగా ఉద్యోగం సాధించా..
- రైల్వే అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌గా మొదటి ఉద్యోగం
- అల్లాదుర్గంలో లెక్చరర్‌గా రెండో ఉద్యోగం
- గ్రూప్-2తో డీటీగా రెవెన్యూ శాఖలోకి ప్రవేశం
- ఆంధ్రజ్యోతితో జగిత్యాల ఆర్డీవో డాక్టర్ ఘంటా నరేందర్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : కుటుంబ బాధ్యతలతో చిన్ని చిన్న పనులు చేసుకుంటూ పది పరీక్షలు రాయగా ఫెయిలయ్యారు. స్నేహితుడి సలహామేరకు ఓపెన్‌యూనివర్సిటీ డిగ్రీ చేశాడు. ఒక అధికారి నుంచి స్ఫూర్తిపొంది విజయం సాధించాడు. గ్రూప్2 అధికారిగా నియామకమై అంచెలంచెలుగా ఎదుగుతూ జగిత్యాల సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌గా సేవలందిస్తున్న డాక్టర్ ఘంటా నరేందర్ 'సక్సెస్ స్టోరీ' ఆయన మాటల్లోనే...

మాది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మల్హార్ మండలం మల్లంపల్లి. నాన్న కృష్ణమూర్తి, అమ్మ సరోజనమ్మ. మేము ముగ్గురం అన్నదమ్ములం, ఒక అక్కయ్య. ప్రత్యేక పరిస్థితుల్లో 7వ తరగతిలో మా అమ్మమ్మ ఊరైన నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం కొత్తపెల్లికి ఉన్న ఆస్తులన్నీ అమ్ముకుని వెళ్లాం.

బాల్యంలోనే బాధ్యతలు..

1986లో వచ్చిన కరువు మా కుటుంబాన్ని అతలాకుతలం చేసింది. ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో గత్యంతరం లేక చిన్న చిన్న పనులు చేయడం మొదలుపెట్టాను. మొదట సోడాలు అమ్మాను. తర్వాత డ్రైవింగ్ నేర్చుకున్నా. పని చేసుకుంటూనే బడికి వెళ్లాల్సి రావడంతో 1987లో 10వ తరగతి ఫెయిల్ అయ్యాను. ఇక చేసేదేమీ లేక చదువుకు స్వస్తి చెప్పాను. సమీపంలోని సుద్దపల్లి నుంచి పాలు, పెరుగు తీసుకువచ్చి నిజామాబాద్‌కు సైకిల్‌పై వెళ్లి అమ్ము కొచ్చేవాడిని. నాన్న ఆరోగ్యం దెబ్బతినడంతో మరింత ఇబ్బందిగా మారింది. కొత్తపెల్లి నుంచి మా అక్కయ్య వారు ఉంటున్న ధర్మారంకు వెళ్లిపోయాం. అక్కడ హోటల్ పెట్టాం. పగలంతా హోటల్‌లో పనిచేస్తూ నిజామాబాద్‌లో ఓ బాటిలింగ్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పని చేశాను. అక్కడి నుంచి నిర్మల్ వెళ్లాం. అయోధ్య పేరుతో నడుస్తున్న హోటల్‌ను లీజుకు తీసుకుని నడిపించాం. అక్కడ ఓ లారీ కూడా కొన్నాం. అప్పుడప్పుడు నేను కూడా లారీ నడుపుతూ ముంబాయికి వెళ్లి వచ్చేవాడిని. లారీ కూడా అమ్మేసి మళ్లీ ధర్మారం వచ్చాం.



క్రికెట్ ఆడుతున్న ఆర్డీవో



కుటుంబ సభ్యులతో ఆర్డీవో నరేందర్

నాకు క్రికెట్ అంటే ప్రాణం. తీరిక దొరికితే క్రికెట్ ఆడుతుండేవాడిని. అక్కడే శాస్త్రి అనే వ్యక్తితో పరిచయమైంది. ఏమి చదువుకున్నావంటే టెన్త్ ఫెయిల్ అని చెప్పా. ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ గురించి చెప్పాడు. రూ.35 కడితే ఎంట్రెన్స్ రాయవచ్చన్నాడు. పాస్ అయితే బీఏ అని బ్రాకెట్‌లో పెట్టుకోవచ్చున న్నాడు. అది నాకు నచ్చింది. వెంటనే ఓపెన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ రాసి పాసయ్యాను. ఓపెన్ యూనివర్సిటీలో కూడా సెకండ్ ఇయర్ ఫెయిల్ అయ్యాను. ఆ సమయంలో ఓవైపు పాల వ్యాపారం కూడా చేశాను. తెల్లవారు జామునే పాలు తీసుకుని నిజామాబాద్‌కు వచ్చి పాలు అమ్ముతూనే చదువుకున్నాను నిజామాబాద్‌లో జాయింట్ కలెక్టర్‌గా గిరిధర్ పని చేస్తుండేవారు. ఆయన ఇంటికి నేను

స్నేహితుడి సూచనతో ఆగిపోయిన చదువు కొనసాగింపు

రోజు పాలు తీసుకుపోయేవాడిని ఆయన వద్దకు తహసీల్దార్‌లు వచ్చి వంగి వంగి దండాలు పెడుతుండేవారు. ఆయన ప్రభావం నాపై బలంగా పడింది. ఓసారి ఆయనతోనే మాట్లాడాను. ఆయనను ఆదర్శంగా తీసుకుని బాగా చదువాలనుకున్నాను. ఆయన స్ఫూర్తితోనే చదువుపై నా దృష్టి మళ్లింది. 1991లో ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పాసయ్యాక గిరిధర్ మాటలు నన్ను తట్టి లేపాను. హైదరాబాద్‌కు వెళ్లి ఆర్‌సీరెడ్డి కోచింగ్ సెంటర్‌లో చేరాను. నాకు అక్షరం ఇంగ్లీష్ ముక్క రాదు. ఏబీసీడీలు కూడా పూర్తిగా తెలియవు. ఆకిల్ల రాఘవేంద్ర నా రూమ్‌మేట్. ఆయనే నాకు ఏబీసీడీలు నేర్పాడు. కోచింగ్ సెంటర్‌కు వెళ్తే ఏమీ అర్థమయ్యేది కాదు. తిరిగి ఇంటికి వెళ్లాలనిపించింది.

ఆర్‌సీరెడ్డి తమ్ముడైన రాజారెడ్డిని కలిసి వెళ్లిపోతానన్నాను. ఆయనే నాకు నచ్చజెప్పి ఉండమన్నాడు. ఆ తర్వాత లైబ్రరీ ఇన్‌ఛార్జి ఇచ్చారు. అప్పుడే సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న వారితో నాకు స్నేహం ఏర్పడింది. జగ్గయ్యపేటలో ఎంపీడీవోగా పని చేస్తున్న జయంద్ర గాంధీ అక్కడే ఉండేవారు. పీజీ చేయమని ప్రోత్సహించాడు. ఎంట్రెన్స్ రాశాను. 4వ ర్యాంక్ వచ్చింది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేసేందుకు ఓయూ క్యాంపస్‌లో సి హాస్టల్‌లోని రూమ్ నెం.13లో చేరాను. పీజీ కూడా అయిపోయింది.

రూ.15 వేలకు అక్కడ ఓ సొంత ఇల్లు కూడా కొనుక్కున్నాం. మళ్లీ పాల వ్యాపారం మొదలుపెట్టాం. పాలు అమ్మడం నాకు బాగా కలిసొచ్చింది. 15 బర్రెలు, రెండు ఆవులు ఉండేవి. రోజుకు 150 లీటర్ల పాలు సేకరించి నిజామాబాద్‌కు వెళ్లి అమ్ముతుండేవాడిని.

పలు ఉద్యోగాలకు ఎంపిక..

మొదటిసారి రైల్వేశాఖలో అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌గా మౌలాలిలో ఉద్యోగంలో చేరాను. తర్వాత మెదక్ జిల్లాలోని అల్లాదుర్గంలో లెక్చరర్‌గా చేరాను. 2002లో గ్రూ-2 రాసి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికై నిజామాబాద్ జిల్లాలోని బిక్కనూరులో విధుల్లో చేరాను. తహసీల్దార్‌గా, డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి వచ్చింది. మొదటి పోస్టింగ్ తీసుకుని జగిత్యాలకు వచ్చాను. ఉద్యోగం చేస్తున్నప్పుడే పీహెచ్‌డీ చేయాలనే ఆలోచన కలిగింది. పర్యావరణం, గ్రామీణాభివృద్ధిపై పీహెచ్‌డీ పూర్తి చేశాను. ఇటీవలే పట్టా అందింది.

కుటుంబ నేపథ్యం...

నా భార్య జ్యోతి పే అండ్ అకౌంట్స్‌లో హైదరాబాద్‌లో ఆడిటర్‌గా పని చేస్తోంది. కూతుళ్లు సంజన (9వ తరగతి), శ్రీనిధి (5వ తరగతి)లు ఉన్నారు. ఇప్పటికీ చిన్ననాటి పరిస్థితులు నెమరు వేసుకుంటూనే ఉంటారు. శాఖాహారమంటే చాలా ఇష్టం.

యువత లక్ష్యం నిర్దేశించుకోవాలి..

డాక్టర్ ఘంటా నరేందర్,ఆర్డీవో

యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. నేను ఈ స్థాయికి చేరుకుంటానని ఏనాడూ ఊహించలేదు. మనం ఏ పని చేసినా విజయం సాధించాలనే పట్టుదల ఉండాలి.

మొక్కలు మనిషి మనుగడకు జీవనాధారం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు

గొల్లపల్లి : మొక్కలు మనిషి మనుగడకు జీవానాధారమని వాటిని నాటడమే కాకుండా ఎదిగే వరకు కాపాడుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆయన ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వహన్మాండ్లు, మార్కెట్ చైర్మన్ మాలోతు భాషు నాయక్‌తో కలిసి హరిత హారం పథకం మూడో విడతలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ మాలోతు భాషు నాయక్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణ రెడ్డి, గొల్లపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు ముస్కు నారాయణరెడ్డి, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎల్లాల రవీందర్ రెడ్డి, ఏఎంసీ కార్యదర్శి లింగంపల్లి రాజేశ్వరి, మార్కెట్ డైరెక్టర్లు చాడ సత్తయ్య, మద్దెల భూమయ్య, అనంతుల భూమయ్య, స్థానిక టీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌రావు

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల టౌన్ : గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని కోరుతూ జగిత్యాల కలెక్టరేట్ ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిూస్, వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ముడుగం రాజలింగం మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 63ను సవరణ చేసి ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరెపు మల్లేశం, పి. జయలక్ష్మి, ఎంఎ చౌదరి, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పథకం వేగవంతం చేయాలి

- పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్ యాదవ్ ● జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యం మేరకు గొర్రెల సేకరణ చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. గొర్రెలకు ఇప్పుడు రోగాలు వస్తాయని, అందుబాటులో టీకాలు ఉంచుకోవాలని, మందుల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. త్వరలో సంచార పశు వైద్యశాలలను ప్రారంభిస్తామని, ఇప్పటికే 90 వాహనాలు వచ్చాయని, మరో 10 వాహనాలు వస్తాయని, వీటిని నియోజకవర్గ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. 184 మెట్రిక్ టన్నుల గడ్డి విత్తనాలకు సంబంధించి సీడ్ అందుబాటులో ఉందని, 35.2 మెట్రిక్ టన్నులు మాత్రమే వినియోగమైందని చెప్పారు. 2017-18 సంవత్సరంలో రాష్ట్రంలోని 77 జలాశయాలు, 4647 ఫిషరీస్ ట్యాంక్‌లు, 19,465 గ్రామ పంచాయతీ కుంటల్లో 69.68 కోట్ల చేప పిల్లలను వదలడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. నీటి లభ్యత ఎక్కడ ఉంటే అక్కడ చేపలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లా లక్ష్యంలో 25 శాతం గొర్రెల యూనిట్లు గ్రౌండింగ్ చేసినట్లు, ప్రతివారం 100 యూనిట్ల సేకరణకు చర్యలు చేపట్టాలని అన్నారు. పంపిణీ పథకం జిల్లాలో విజయవంతంగా సాగుతుందన్నారు. జిల్లాలోని 449 చెరువుల్లో 92.06 లక్షల చేప పిల్లల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. చేపల మార్కెట్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ పశు వైద్య అధికారులతో సమావేశమై గొర్రెల పంపిణీపై మండలాల వారీగా సమీక్షించారు. ఇన్సూరెన్స్, ట్యాగింగ్ వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి అశోక్‌రాజు, మత్స్య శాఖ అధికారి అంజయ్య పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఈత మొక్కలకు డ్రిప్ కోసం ప్రతిపాదనలు : కలెక్టర్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు శ్రద్ధ వహించాలని, లక్ష్యాల మేరకు ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. బుధవారం కలెక్టర్ జగిత్యాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, అటవీ అధికారులతో వివిధ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరిత హారం కార్యక్రమ లక్ష్యం మేరకు ప్రగతి సాధించాలన్నారు. గుంతల తవ్వకం, మొక్కలు నాటుట, చెల్లింపుల్లో లక్ష్యం సాధించని అధికారులు సంజాయిషీ ఇవ్వాలన్నారు. హోమ్‌స్టెడ్, బండ్, ఈత, అటవీ ప్రాంతాల్లో మొక్కలు నాటడం చేపట్టి వెంటనే పూర్తి చేయాలన్నారు. నాటిన మొక్కలకు లొకేషన్లవారీగా జియో ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. ఈత మొక్కలు నాటిన చోట డ్రిప్ కోసం ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. గుడుంబా ఆధారిత కుటుంబాల పునరావాస యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు.రైతు సమగ్ర సర్వే, రికార్డుల శుద్ధీకరణతో రెవెన్యూ, వ్యవసాయ అధికారుల సమన్వయంతో రికన్‌సైల్ చేయాలన్నారు. రైతు సమగ్ర సర్వే అప్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బ్యాంక్, శాఖలవారీగా పంట రుణాల లక్ష్యం, సాధనలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, జిల్లా రెవెన్యూ అధికారి టి.శ్యాంప్రకాశ్, జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్ ఉన్నారు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..




మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48



కంప్యూటర్

సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93




విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99

హెచ్ఐవీ (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



ఆహారం

స్థూలకాయం(ఓవర్‌వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్ళు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరక్కపోయేవాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ....
2. లఆస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులద్దండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	K	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45

PVR 10.10,1.35,4.10,7.35,10.45

PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00

PVR 10.10,12.45,4.20,7.15,10.50

PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00

INOX 10.10,1.20,4.20,7.20,10.30

INOX 10.00,3.50,6.50,10.00

Cinemax AMEERPET 10.10,1.20,7.35,10.50

Cinemax SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45

Cinepolis 10.00,4.20,7.20,10.40

Cinepolis 10.00,4.20,7.40,10.40

Cinepolis 10.10,4.10,7.30,10.45

TIVOLI సికింద్రాబాద్ - 10.40,1.40,4.30

Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30

10.00,4.20,7.30,10.20

ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్

ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25

- 11.00,2.15,6.00,9.15

ASIAN - 10.30,4.30,7.40,10.40

ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35

ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30

ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15

Cinetown ఎ/సి - మియాపూర్ 11.00

MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

ASIAN - చింతల్ 11.15,6.30

ASIAN - 10.30,4.25,6.55,10.30

GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40

ప్రతిమ ఎ/సి - కరీంనగర్

ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00

శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00

రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
